# కరీంనగర్ వార్త

శనివారం 11, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు




## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు

**కన్నుల పండుగగా జరిగిన నరసింహస్వామి రథోత్సవం**

**తరలి వచ్చిన వేలాది భక్తులు**

బీర్‌పూర్, ప్రభాతవార్త : బీర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బీర్‌పూర్ శ్రీ లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి రథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

2లో..



## పల్లెల్లో పడకేసిన వైద్యం

2లో..

### ప్రజా ఆరోగ్యంపై పట్టింపేది

### వ్యాధులతో పేదల జేబులకు చిల్లు

### అసుపత్రులు ఫుల్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధులు విజృంభించి ప్రజలు ఆనారోగ్యంతో బాధపడుతున్నారు. వాతావరణంలో మార్పులు, కలుషితమైన నీరు వీటి ప్రభావం వల్ల ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి విషం జ్వరాల భారీన పడిన పట్టించుకునే నాథుడే లేడు. విషజ్వరాల భారీన ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని కానీ సంబంధిత శాఖ అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామాల్లో సంబంధిత శాఖ అధికారులు సీజనల్ వ్యాధుపై అవగాహన కల్పిస్తూ అవసరమైన చోట ఆరోగ్య క్యాంపులు నిర్వహించి అవగాహన కల్పించాల్సి ఉంటుంది.

## వరిపైర్లకు.. అగ్గి తెగుళ్లు

**గగ్గోలు పెడుతున్న రైతులు**

**వాతావరణంలో మార్పు అంటున్న అధికారులు**

**మందులు పిచికారీ చేసినా అదుపులోకి రాని తెగులు**

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త వాతావరణ పరిస్థితులు అనుకూలిం చకపోవడంతో ప్రతి ఏటా రైతులు నష్టపోతూనే ఉన్నారు. ఒక దశలో వ్యవసాయం భారంగా పరిణమించడంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిం చాల్సిన పరిస్థితి నెలకొంది. ఒకవైపు తెగుళ్ళు, మరో వైపు విద్యుత్ కోతలు రైతుల పాలిట శాపంగా పరిణమించాయి. జనం మూడు పూటలా అన్నం తింటున్నారంటే వెనుక రైతన్న శ్రమ వెలకట్ట లేనిది. దేశానికి వెన్నుముక రైతు అని అంటారు. ఈ నేపథ్యంలో ఆరుగాలం కష్టించి వరి పంట పండిస్తూ అందరికీ ఆహార ధాన్యాలను అందిస్తున్న రైతు ప్రతి ఏటా ఏదో ఒక ప్రతిబంధకంతో నష్ట పోతున్నాడు. దేశంలో నూటికి 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న సంగతి తెలిసిందే.

2 లో..



### ఆరోగ్యంగా ఉంటేనే సమర్థవంతంగా

## విధులు నిర్వహించగలుగుతాం



16లో..

## పేషంట్ల వద్ద సిబ్బంది డబ్బు వసూళ్లు చేయవద్దు

**జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లా ఆసుపత్రికి వచ్చే పేషంట్ల వద్ద సిబ్బంది ఎలాంటి డబ్బు వసూళ్లు చేయడానికి వీలు లేదని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ తెలిపారు. శుక్రవారం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ జిల్లా ఆసుపత్రిలో పని చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది, ఇతర నాల్గవ తరగతి సిబ్బందికి పేషంట్లతో ప్రవర్తించే తీరుపై అవగాహన నిర్వహించారు.

16 లో..



# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు

**మొదటి పేజీ తరువాయి...**





జాతర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ భారీ భద్రత ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన భక్తులకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆయా ప్రాంతాల నుండి వచ్చే భక్తులను ఆర్టీసి వారు ప్రత్యేక బస్సులను నడిపించారు. ఈ జాతర బ్రహ్మోత్స వాలు ఎంపిపి మసర్తి రమేష్ ఆలయ కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, సర్పంచ్ ఘర్షకుర్తి శిల్ప రమేష్, కెడిసిసి జిల్లా మెంబర్ రామచందర్‌రావు, ఆలయ చైర్మన్ నేరెళ్ల సుమన్‌గౌడ్, జెడ్పిటిసి పాత పద్మరమేష్, వైస్ ఎంపిపి లక్ష్మణరావు, తుంగూర్ సర్పంచ్ శ్రీమతి జితేందర్, ఎంపిటిసి ఆడెపు మల్లేశ్వరి, తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు, అర్చకులు వద్దిపర్తి పెద్దసంతోష్ కుమార్, మధు కుమార్, చిన్న సంతోష్‌కుమార్, హేమంత్, ఆలయ సిబ్బంది అల్వాల్ శ్రీనివాస్, శనిగారపు రాజయ్య, వెంకటేష్, ఆయా గ్రామాల ప్రజాప్రతి నిధులు మాజీ ఆలయ చైర్మన్లు, నాయకులు, పోలీస్ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరి పైర్లకు అగ్గి తెగులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రధానంగా గ్రామాల్లో అధిక శాతం వ్యవసాయంపైనే ఆధారపడు తున్నారు. ఈ క్రమంలో పరిస్థితులు అనుకూలించకపో వడంతో వ్యవసాయం భారంగా పరిణమిం చిందని, పెట్టుబడులు పెట్టలేకపో తున్నామని, చివరకు అప్పుల పాలై భూములను అమ్ముకోవాల్సి న పరిస్థితి నెలకొందని రైతులు అంటున్నారు. ఈ ఏడాది యాసంగిలో కొందరు రైతులు ఆలస్యంగా వరి సాగు చేయడంతో వాతావరణంలో మార్పు ఫలితంగా అగ్గి తెగులు సోకింది. దీంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. నివారణ చర్యలు చేపడుతున్నప్పటికీ తెగులు అదుపులోకి రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. గత వారం రోజులుగా మంచు తీవ్రంగా కురుస్తుంది. ఆ తరువాత ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పుల ఫలితంగా రోజు రోజుకు అగ్గి తెగులు వరి పైర్లకు వ్యాపిస్తుంది. పాలుపోని స్థితిలో రైతులు నివారణ చర్యల నిమిత్తం అధికారుల వద్దకు పరిగెడుతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి పలు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. అయినప్పటికీ పూర్తి స్థాయిలో అదుపులోకి రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. వాతావరణ పరిస్థితుల ప్రకారం యూరియా, ఎరువులు తగిన మోతాదుల్లో వాడాలని అధికారులు రైతులకు సూచిస్తున్నారు. అధికారుల సూచనలు తీసుకున్న తరువాతనే నివారణ మందులను పిచికారీ చేయాలని పేర్కొంటున్నారు. అగ్గి తెగులును గుర్తించి ట్రీసైక్లోజెన్ మందును పిచికారీ చేయాలని, ఏ మోతాదులో మందును పిచికారీ చేయాలో రైతులకు సూచిస్తున్నారు. వ్యవసాయ బోర్లు, బావుల కింద అదునులోనే యాసంగిలో వరి సాగు చేశారు. అక్కడ అంతగా ఇబ్బంది లేదు. సాగర్ ఎడమ కాలువ కింద ఆలస్యంగా వరి సాగు చేయడంతో ఒక్కసారిగా వాతావరణంలో వచ్చిన మార్పులు ఫలితంగా అగ్గి తెగులు వ్యాప్తి ఊపందుకుంది. అధికారులు కూడా గ్రామాల్లో క్షేత్ర పర్యటన నిర్వహిస్తూ రైతు వేదికల్లో సదస్సులు నిర్వహించి తెగుళ్ల నివారణ చర్యలను సూచిస్తున్నారు. ఎకరానికి రూ. 10-15 వేలు పెట్టుబడి పెట్టినప్పటికీ పొట్ట దశలో ఉన్న వరి పైర్లకు అగ్గి తెగులు సోకడంతో పంట దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. విచక్షణారహితంగా మందులను పిచికారీ చేస్తే పంట మరింత దెబ్బతినే అవకాశాలు లేకపోలేదు. ఈ క్రమంలో పాలుపోని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ఈ యాసంగిపై రైతులు ఎంతో ఆశలు పెట్టుకున్నారు. ప్రభుత్వం సబ్సిడీలు ఎత్తివేసినప్పటికీ మేలు రకం వరి విత్తనాలను కొనుగోలు చేసుకుని వరి సాగు చేసిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా మరో వైపు విద్యుత్ కోతలు కూడా తీవ్రమయ్యాయి. వ్యవసాయ బోర్లు, బావులకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా సక్రమంగా ఇవ్వకపోవడంతో వరి పైర్లు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళనలు కూడా చేపడుతున్నారు. పలు మండల కేంద్రాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ల ముందు రైతులు ధర్నాలు కూడా చేస్తున్నారు. ట్రాన్స్‌కో అధికారులు తమ చేతిలో ఏమీ లేదంటూ చేతులు దులుపుకోవడంతో రైతులు సందిగ్ధంలో పడ్డారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఆశించిన పంట దిగుబడి వస్తుందా అనేది రైతుల్లో ప్రశ్నార్థకంగా మిగిలింది. పెట్టిన పెట్టుబడి కూడా పూడదంటున్నారు. రోజు రోజుకు వ్యవసాయ కనెక్షన్లు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ కోతలు రైతులకు శాపంగా పరిణమించింది. ఒక వైపు అగ్గి తెగులు, మరో వైపు విద్యుత్ కోతలు ఈ యాసంగిలో రైతులను తీవ్రంగా దెబ్బతీసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# పల్లెల్లో పడకేసిన వైద్యం

**మొదటి పేజీ తరువాయి...**

గత కొద్ది రోజులుగా విషజ్వరాల బారిన పడి సర్కార్ దవాఖానాలో వసతులు లేకపోవడంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ ఆసుపత్రి నిర్వహకులు ప్లేట్‌లేట్స్ తగ్గాయంటూ లేని రోగాలు అంటగడుతూ అందిన కాడికి దోచుకుని ప్రజల జేబులకు చిల్లులు పడగొడుతున్నారు. ముఖ్యంగా విషజ్వరాల ప్రభావం పిల్లలపై అధికంగా ఉండడంతో ఆసుపత్రిలో దోపిడికి అంతేకాకుండా పోయింది. వాతావరణంలో ఏర్పడిన మార్పుల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య లోపంతో దోమల నివారణకు తీసుకోవాల్సి న చర్యల లోపం వల్ల వ్యాధులు విజృంభించి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడడంతో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో లీకేజిల కారణంగా నీరు కలుషితమై వ్యాధులు ప్రబలడానికి ముఖ్య కారణం అని చెప్పవచ్చు. గ్రామాల్లో ముఖ్యంగా అంతర్గత రహదారులపై గుంతలు ఏర్పడి నీరు నిలవడంతో పాటు మురికి నీరు రహదారులపై ప్రవహించడంతో వ్యాధులకు ముఖ్య కారణం అని చెప్పవచ్చు. ముఖ్యంగా ఇక్కడ పనిచేసే డాక్టర్ వనజను బదిలీ చేసి ఆమె స్థానంలో మరొకరిని నియమించకపోగా ఇంచార్జి డాక్టర్‌తోనే సరిపెట్టారు. ఇకనైనా సంబందితాధికారులు ఆసుపత్రిలో పూర్తి స్థాయి వైద్యులను నియమించి గ్రామాల్లో పర్యటించి విష జ్వరాల నివారణ కోసం ప్రత్యేక వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

# బిజెపి అంతర్గాం బూత్ ఉపాధ్యాక్షులు మృతి



## రూ.1 లక్ష అందజేసిన నిజామాబాద్ ఎంపి అర్వింద్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల నియోజకవర్గంలోని జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన బూత్ ఉపాద్యాక్షులు బొంతల గంగాధర్ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించనందున, శుక్రవారం వారి కుటుంబ సభ్యులని పరామర్శించి అర్వింద్ బూత్ స్థాయి సభ్యుల సంక్షేమ నిధి నుండి 1 లక్ష రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. భవిష్యత్తులో వారి యొక్క కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# విద్యార్థులను అభినందించిన ఎస్పి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** శాతవాహన యూనివర్సిటి మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వికాస్ డిగ్రీ కాలేజి విద్యార్థులను జిల్లా ఎస్పి అఖిల్ మహజన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం అభినందరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్న శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దిడ్డి శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

*జగిత్యాల, ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండలం హాబ్సీపూర్ గ్రామంలో శివాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, ఎమ్మెల్యే సతీమణీ రాధిక సంజయ్ కుమార్, వెంట జెడ్పి సీఈవో రామానుజన్ చార్యులు, పాక్స్ చైర్మన్ సందీప్ రావు, సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, ఉప సర్పంచ్ మహేష్, మాజీ జెడ్పిటిసి ఎల్లారెడ్డి, కౌన్సిలర్ ముస్కు నారాయణరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా క్రీడా సాంస్కృతిక దినోత్సవం వేడుకలు

*జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :*



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం క్రీడా సాంస్కృతిక దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ దాసరి నాగభూషణం, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షులు కొంక వేణు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సన్ రైజర్స్ హైస్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్

**ములుగు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ములుగ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని సన్ రైజర్స్ హైస్కూల్‌లో శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు తయారు చేసిన వంటలను ఆయన రుచి చూశారు.

# సుల్తానాబాద్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసానికి రెడీ

## క్యాంపు వెళ్లిన టీఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్లు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :

గతవారం రోజుల నుండి సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ అవిశ్వాసానికి పావులు కదుపుతున్నట్టు సుల్తానాబాద్‌లో జరుగుతున్న చర్చ నిజమైంది. అధికార పార్టీకి చెందిన మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత తన భర్త రమేష్ ఏకపక్ష నిర్ణయాలతో సొంత టీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు సైతం ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని కౌన్సిలర్లు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ప్రస్తుత చైర్‌పర్సన్ ముత్యం సునీత తప్ప టీఆర్ఎస్ లో ఉన్న మహిళా కౌన్సిలర్లు చైర్‌పర్సన్‌గా ఎవరైనా తమకు పర్వాలేదు కానీ మార్పు మాత్రం కచ్చితంగా జరగాలని కాంగ్రెస్, టీఆర్ఎస్ కౌన్సిలర్లు గట్టి పట్టుదలతో ఉన్నారు. టీఆర్ఎస్ పార్టీకి చెందిన




కౌన్సిలర్లు బిరుదు సమతరాధాకృష్ణ, గాజుల లక్ష్మీరాజమల్లు, పారుపల్లి జ్ఞానేశ్వరిగుణపతి, పసెడ్ల మమతసంపత్, కూకట్ల గోపి, గుర్రాల శ్రీనివాస్, అనుమాల అరుణబాపురావు, రేవెల్లి తిరుపతి, వీరితో పాటు కాంగ్రెస్ కౌన్సిలర్లు సైతం గురువారం రాత్రి క్యాంపుకు వెళ్లారు. ఏది ఏమైనప్పటికీ సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెట్టడం ఖాయమని తేలింది. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో 15మంది కౌన్సిలర్ వార్డులు ఉండగా అందులో 9మంది టీఆర్ఎస్ కౌన్సిలర్లు, ఆరుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఇటీవల పూసాలలోని 13వ వార్డు కౌన్సిలర్ సిద్ద కనకయ్య మృతి చెందగా 14మంది ఉన్నారు. కాంగ్రెస్, టీఆర్ఎస్‌కు చెందిన 14 కౌన్సిలర్లలో 12మంది కౌన్సిలర్లు క్యాంపుకు బయలుదేరినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. 12మంది కౌన్సిలర్లు గట్టి పట్టుదలతో మార్పు కావాలని కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. చైర్‌పర్సన్‌గా గాజుల లక్ష్మీరాజమల్లు, పారుపల్లి జ్ఞానేశ్వరిగుణపతిలు వీరిద్దరిలో ఎవలో ఒకరు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతరమేష్ కాంగ్రెస్ కౌన్సిలర్లతో తనే మద్దతు ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

## గీతాకార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు

### - ఆరెల్లి కిరణ్‌గౌడ్

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రంలోని గీతాకార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చేవిధంగా అసెంబ్లీలో గౌడ కులస్థుల పక్షాన గొంతును వినిపించిన మంథని ఎమ్మెల్యేశ్రీధర్‌బాబు కు సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ సంక్షేమ సంఘం జిల్లా యువజన అద్యక్షుడు ఆరెల్లి కిరణ్‌గౌడ్, నియోజకవర్గం అధ్యక్షుడు దాసరి చంద్రమౌళిగౌడ్ ఒక ప్రకట నలో కృతజ్ఞతలు తెలిపారు.



గీతాకార్మికులకు సంబంధించిన అనేక విషయాలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటంతో గీతాకార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా మార్గం సుగమం చేశాడని వారు పేర్కొన్నారు. అసెంబ్లీలో గౌడకులస్తుల సమస యలపైన మాట్లాడటం పట్ల గౌడకులస్తులకు మనోధైరం కలుగుతుందన్నారు. తమ నాయకుడు శ్రీధర్‌బాబు అసెంబ్లీలో ప్రస్తావించిన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా యూత్ అద్యక్షుడు విష్ణువర్ధన్‌గౌడ్, ముత్తారం అధ్యక్షుడు మల్యాల స్వామిగౌడ్, నాయకులు మాచిడి రాముగౌడ్, ఆరెల్లి వరుణ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హజరైన ఎమ్మెల్యే సతీమణి

రామడుగు ప్రభాతవార్త:



బిఆర్ఎస్‌పార్టీ నాయకులు వార్డు సభ్యులు మీసా వెంకటేశం లక్ష్మి కుమార్తె అమని రమేష్‌వివాహానికి శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సతీమణి సుంకే దీవేన కుమారుడు సుంకే దీక్షిత్‌హజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఆమే వెంట వెలిచాల మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, రైతుబందు సమితి జిల్లా సభ్యులు వీర్ల సంజీవరావు, మార్కెట్ కమిటి డైరెక్టర్‌మీస లచ్చయ్య, సీనియర్ నాయకులు లంక మల్లేశం, యూత్‌మండల అద్యక్షులు ఆరపెల్లి ప్రశాంత్ పాల్గోన్నారు.

## నేడు బండపల్లిలో శివస్వాముల ప్రత్యేక పూజలు

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ కళ్యాణ మండపంలో శనివారం శివస్వాములతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శివస్వామి మ్యాకల రాజు తెలిపారు. ప్రత్యేక పూజ కార్యక్రమాల అనంతరం స్వాములకు, గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటలకు పూజా కార్యక్రమం మొదలై 11 గంటలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. పెద్ద ఎత్తున భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## చంద్రంపేట క్రాస్‌రోడ్డుకు మాజీ ఎమ్మెల్యే నామకరణం చేయాలి

### -ఎంపీపీ చంద్రయ్యగౌడ్

కోనరావుపేట,ప్రభాతవార్త



నిజామాబాద్-రాజన్న సిరిసిల్ల జిల్లాలను కలిపే చంద్రంపేట క్రాస్‌రోడ్డుకు మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రాజేశ్వరరావు నామకరణం చేయాలని ఎంపీపీ చంద్రయ్యగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం చంద్రపేట క్రాస్‌రోడ్డు బైపాస్ రోడ్డు వద్ద బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. మండలంలోని నాగారం గ్రామానికి చెందిన చెన్నమనేని రాజేశ్వరరావు స్వతంత్ర్య సమరయోధుడిగా ఉద్యమం చేసి, సిరిసిల్ల, నేరేళ్ల నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే ప్రజలకు ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు. అందుకే ఈ ప్రాంతానికి తన నామకరణంతో పాటు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. తమ డిమాండ్‌లను మంత్రి కేటీఆర్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతి పత్రం సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శరాము, సర్పంచ్ సంతోష్, బీఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డి, రవీందర్, రాజం తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ లబ్దిదారుల ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో డబుల్ బెడ్ రూం లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామ సభ గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితిగా తహసీల్దార్ అంబటి రజిత పాల్గోని డబుల్ బెడ్‌రూం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల పేర్లు చదివి వినిపించారు. ముఖ్యంగా గ్రామంలో ఎలాంటి భూమి లేని వారిని గ్రామ సభ ద్వారా ఏడుగురిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తోట కోటేష్, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, ఆర్ఐ త్రిపల్ సింగ్, సీనియర్ అసిస్టెంట్ మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు సత్తు తిరుపతి, సత్తు పర్శరాములు, పంజాల బొందిగౌడ్, నాయకులు మాజీ సర్పంచ్ లు నేరుమట్ల మల్లేశం, చొక్కల్ల కనుకయ్య, సత్తు నర్సయ్య, కొమ్ము ఒదయ్య, చీకట్ల నర్సయ్య, అంగన్‌వాడి టీచర్స్ మల్లీశ్వరి, లావణ్య, మహిళలు ప్రజలు యువకులు తదితరులు పాల్గోన్నారు.

# నేరాలు-దారుణాలు



## ఈజిఎస్ నిధులతో పనులు ప్రారంభించండి

### - ఎంపిపి కొండ శంకర్

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలానికి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం కింద జడ్పీ చైర్మన్ పుట్ట మధు చొరవతో మంజూరైన నిధులతో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పనులు ప్రారంభించాలని ఎంపిపి కొండా శంకర్ తెలిపారు. ఉపాధిహామి పథకంలో భాగంబగా మొదటి విడుతలో మంజూరైన రూ.3.44కోట్లు, రెండవ విడుతలో మంజూరైన రూ.4.14కోట్ల నిధులతో సిసి రోడ్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసుకుని ఎఈ, డిఈ సహాకారం తీసుకుని పనులను ఆన్‌లైన్ చేసుకోవాలని రోడ్ల నిర్మాణం పూర్తి చేసి మార్చిలోపు ఎంబి రికార్డులు చేయించుకోవాలని ఆయన కోరారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి లక్షరూపాయల జరిమాన

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలోని బొయినిపేట గ్రామానికి చెందిన బొగ్గుల సాయి అఖిల్ బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించటంతో మంథని ఎగ్జిక్యూటీవ్ మేజిస్ట్రేట్ తాహసీల్దార్ బండి ప్రకాశ్ శుక్రవారం లక్షరూపాయలు జరిమాన విధించినట్లు ఎక్సైజ్ సిఐ గురువయ్య తెలిపారు. సాయి అఖిల్ మేనెలలో గుడుంబా అమ్ముతూ పట్టుబడ్డాడని అప్పుడు బైండోవర్ చేయటం జరిగిందన్నారు. తిరిగి మళ్లీ గుడుంబా అమ్ముతూ ఎక్సైజ్ సిబ్బందికి పట్టుబడగా తాహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయగా లక్షరూపాయల జరిమాన లేదా ఒక సంవత్సరం జైలు శిక్ష విధించాడని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిఐ గురువయ్య మాట్లాడుతూ నాటుసారా తయారు చేసిన, విక్రయించిన అవసరమైతే వారిపైన పీడీ యాక్టును అమలు చేస్తామని ఆయన తెలిపారు.

## వ్యవసాయ డ్రోన్‌ల వినియోగంపై ప్రదర్శన క్షేత్రం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని పెద్దకుర్మపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వ్యవసాయ శాఖ కరీంనగర్ వారి ఆద్వర్యంలో వ్యవసాయ డ్రోన్‌ల వినియోగంపై అవగాహన కార్యక్రమం ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. అగ్రికల్చర్ డ్రోన్ ప్రాజేక్టు 2022-23 లో భాగంగా పెద్ద కుర్మపల్లి గ్రామంలో 25 ఎకరాలలోడ్రోన్ యంత్రం ద్వారా నానో యూరియా పిచికారిపై ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. వ్యవసాయంలోడ్రోన్‌లువాడడం వలన సమయం ఖర్చు ఆదా అవుతుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు విజయ్ వ్యవసాయ అధికారి వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొట్ల గంగమల్లయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి సాయికుమార్, ఎటిమ్ సుమాంజలి మల్లికార్జున్ రెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు

రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని గోపాల్‌రావుపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం వెక్టర్ అకాడమీ సహాకారంతో రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఆద్వర్యంలో 9వ, 10వ తరగతి విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహించారు. ట్రైనర్ టి. అనంత పద్మనాభస్వామి విద్యార్థులకు చదువు ప్రాముఖ్యతతో పాటు ప్రతి వ్యక్తికి ఉండే జీవిత లక్ష్యంపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యక్తిత్వ వికాస తరగతులు విద్యార్థి ఎదుగుదలకు ఎంతగానోదోహదపడుతాయని ఇలాంటి తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్జెల అశోక్, జాతీయ యువజన అవార్డు గ్రహీత ఆలువాల విష్ణు కమలాకర్, తదితరులు పాల్గోన్నారు

# మున్నూరు కాపు, గౌడకులస్థుల గొంతును అసెంబ్లీలో వినిపించిన శ్రీధర్‌బాబు

### - హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గం ప్రజలు

మంథని - ప్రభాతవార్త



మున్నూరు కాపు కులస్థుల సమస్యలపైన అదేవిధంగా గౌడకులస్థుల సమస్యలపైన రాష్ట్ర అసెంబ్లీలో మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వారి పక్షాన మాట్లాడి వారి సమస ్యల పరిష్కారానికి మార్గం సుగమం చేయటం పట్ల నియోజక వర్గంలోని మునూ ్నరు కాపు, గౌడకులస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మున్నూరు కాపు కులానికి చెందిన విద్యార్థులకు కోసం ప్రతిజిల్లాలో అన్ని వస తులతో కూడిన భవనాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మున్నూ రు కాపుకులస్థులు అధికంగా ఉన్నారని వారి కోసం ప్రత్యేకగా ఫైనాన్సు కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని హైదరా బాద్‌లో మున్నూరు కాపు కులస్థుల కోసం కాపు భవనాన్ని ఏర్పాటు చేసుకునే విధంగా స్థలంతో పాటు నిధులను ప్రభుత్వం కేటాయించాలని చట్టసభలో ప్రభుత్వం దృష్టికి తీసుకరావటం పట్ల మంథని నియోజకవర్గంలోని మున్నూరు కాపు కులస్థులు హర్షం వ ్యక్తం చేశారు మున్నూరు కాపు కులానికి చెందిన అనేక మంది ప్రజాప్రతినిధులు ఉన్నను తమ కులం అభివృద్ధి కోసం చట్టసభలో ఎవరూ మాట్లాడలేదని తమ నాయకులు శ్రీధర్ బాబు మాట్లాడటం పట్ల మున్నూరు కాపు సంఘం నాయకులు ఇనుముల సతీష్ కృత జ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జనాభాలో అదికంగా ఉండే గౌడ కులస్థుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అసెంబ్లీలో వివరంగా మాట్లాడటం పట్ల ఆ కులస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గీతాకార్మికుల కోసం ప్రభుత్వం నీరా పాలసీని ప్రవేశపెట్టడంతో పాటు వారి సమస్య లను పరిష్కారం చేయా లన్నారు. తాటిచెట్టుపై నుండి పడి చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియాను పెంచాలని వారికి మెడికల్ పరంగా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలన్నారు. అదేవిధంగా చట్టసభలో తమ నాయ కుడు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు గౌడ కులస్తుల సమస్య లపైన స్పష్టంగా మాట్లాడి వాటి పరిష్కా రానికి ప్రభుత్వం దృష్టికి తీసుకరావటం పట్ల గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మాచిడి రవితేజగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## సింగి విండో డైరెక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఇనుగాల పెద్దిరెడ్డి

సైదాపూర్, ప్రభాతవార్త :



మండలంలోని లస్మన్నపల్లి గ్రామానికి చెందిన వెన్నంపల్లి సింగిల్ విండో డైరెక్టర్ మ్యాకల తిరుపతిరెడ్డి ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్బంగా తిరుపతిరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళ ర్పించారు. తిరుపతిరెడ్డి కుమారులైన ఉప సర్పంచ్ మ్యాకల మల్లారెడ్డి, జగన్నాథరెడ్డిలను ఆయన ఓదార్చి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి సంతాపం ప్రకటించారు. పెద్దిరెడ్డి వెంట ఎంపిపి సారాబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బిల్ల వెంకట్‌రెడ్డి, సర్పంచ్ కాయిత రాములు, టిఆర్ఎస్ నాయకులు మ్యాకల రవీందర్‌రెడ్డి, మ్యాకల మల్లారెడ్డి, సారాబుడ్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బొమ్మనపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపిపి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం రోజున 8వ వార్డులో (ఎంఎన్ఆర్ఈజిఎస్) మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 10లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవిందర్‌లు ప్రారంభించారు. భూమి పూజ చేసి కొబ్బరికాయ కాయ కొట్టి పనుల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో తప్పని సరిగా సీసీ రోడ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని వాటిని సకాలంలో నాణ్యతతో నిర్మించి పూర్తి చేయాలని, ల్యాప్స్ కానివ్వద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కానిగంటి భూంరెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, ఎంపిడీఓ ఎం నర్స య్య, డీఈ రవిప్రసాద్, ఎంపిటీసీలు మిట్టపల్లి మల్లేశం, మెడబోయిన తిరుపతి, పంచాయితీ కార్యదర్శి రమణారెడ్డి, వార్డు సభ్యులు గంప తిరుపతి, మాచమల్ల రమణయ్య, వీరగోని విజ్జగిరి తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి సందర్బంగా శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

### - డిఎం శ్రీనివాస్

మంథని - ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినోత్స వాన్ని పురస్కరించుకుని మంథని ఆర్టీసీ బస్సు డిపో నుండి పలు శైవక్షేత్రాలకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు లను నడిపించనున్నట్లు డిఎం శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 17నుండి 19వ తేదీవరకు మంథని నుండి కాళేశ్వరం పుణ్యక్షేత్రానికి 26 బస్సు లు, అదేవిదంగా మంథని గోదావరినదీ అవతలి వైపున ఉన్న వేలాల మల్లన్న దేవాల యానికి 23 ఆర్టీసీ బస్సు లు నడిపించనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు ఈ సౌకర్యమును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా పెళ్లిళ్లకు, ఇతర శుభకార్యక్రమాలకు, విహారయాత్రలకు ఆర్టీసీ బస్సు లను బుక్‌చేస్తే 10శాతం రాయితీని కల్పిస్తామని ఆయన తెలిపారు.

## రాజకీయాలకతీతంగా పోరాడుతాం

### నా పార్లమెంట్ పరిధిలోని బిడ్డగా పరామర్శించడానికి వచ్చా

### నా ఎన్నికకు బిఆర్ఎస్ ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు పనిచేశారు.

### నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాజకీయాలకతీతంగా బిఆర్ఎస్ నాయకుల అహంకారాన్ని త్వరలోనే పాతాళానికి తొక్కి పెడతామని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. జగిత్యాల మాజీ మున్సి పల్ చైర్‌పర్స న్ భోగ శ్రావణిప్రవీణ్‌ని జగిత్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలో శుక్రవారం పరామర్శించిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగ శ్రావణి తన ఆత్మాభిమానం కోసమే పదవికి రాజీనామా చేసిందని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించినందుకు శ్రావణిని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కించపరిచాడని మండిపడ్డారు. గతంలో రాయికల్ మాజీ ఎంపి పడాల తిరుపతిపై కూడా వ్యక్తిగత ఆరోపణలు చేసిండని అర్వింద్ గుర్తు చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు సైకియాట్రిక్ ట్రీట్మెంట్ అవసరమని, శ్రావణి బిజెపి పార్టీ కానప్పటికీ తమ పార్లమెంట్ బిడ్డ కాబట్టి పరామర్శించామని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ నేతల అహంకారాన్ని పాతాళానికి తొక్కే సమయం ముందుందన్నారు. తమ పూర్తి మద్దతు ఇస్తామని, రాజకీయాలకు అతీతంగా పోరాడుతామని శ్రావణికి భరోసా ఇచ్చారు. తన ఎన్నికల్లో టీఆర్ఎస్ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు కూడా పని చేశారని అందుకే ఒక సోదరుడిగా శ్రావణిని కలిశానని వెల్లడించారు.

# కోరుట్ల వార్త

## మంథనిలో ఘనంగా సంతు రవిదాస్ జయంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



సంతు రవిదాస్ జయంతి వేడుకలను శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ పుట్ట మధు ముఖ్యఅథితిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 645సంవత్స రాలకు ముందే మానవులందరు సమానమని దేశంలో సమకాలీన భావాలకు అనుగుణంగా పలు ప్రాంతాల్లో బ్రాహ్మణుల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడి వ్యక్తి సతు రవిదాస్ అన్నారు. ఇలాంటి మహానీయుల సేవలను నేటి సమాజానికి తెలియజేయాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంతు రవిదాస్ సేవాసమాజ్ ఉమ్మడి జిల్లా ఇంఛార్జి కన్నూరి శ్రీశైలం ఎ ంపిపి కొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బూజునూరులో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ అరుణ

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



ఇల్లంద కుంట మండలం లోని బూజు నూరు గ్రామంలో మండల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన 'కంటివెలుగు' శిబిరాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ సరి గొమ్ముల అరుణ ప్రారంబి ంచారు. ఈ సంద ర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలోని వైద్య బృందం గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరం ఈనెల 17 వరకు కొనసాగుతుందని కావున గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని కంటి పరీక్షలు చేయించుకోవలసిందిగా కోరుతున్నారు. ఈ శిబిరంలో మొత్తం 105 మందికి పరీక్షలు నిర్వహించి 22 మందికి అద్దాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కంటివెలుగు శిబిరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, డీఈవో రవికిరణ్, పిహెచ్ఎన్ శ్యామల, పంచాయితి సెక్రటరి రాజు, ఆప్టోమెస్టిస్ట్ రాజు, హెల్త్ అసిస్టెంట్ అజీజ్, ఏఎన్ఎమ్‌లు రోజ, రాజశ్రీ, అంగన్‌వాడీ టీచర్స్ రజిత, ఆశాలు సుమలత, భాగ్యలక్ష్మి, వనమాల, భాగ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకై సీల్డ్ కొటేషన్స్ స్వీకరణ

ప్రభాతవార్త, ఇల్లందకుంట:

ఇల్లందకుంట మండలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి బ్రహ్మోత్స వాల సందర్భంగా ఈనెల 17న సీల్డ్ కొటేషన్స్ ను స్వీకరిస్తున్నట్లు ఆలయ ఈవో కందుల సుధాకర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ బ్రహ్మోత్స వాలలో భక్తులకు మెరుగైన సేవలను అందించుటకై వీటిని కోరుచున్నామన్నారు. చలువ పందిర్లు, క్యూలైన్లు వేయుట, అవసరమైన పూజా, కిరాణం, అన్నదాన సామాగ్రి సప్లై, దేవస్థానం ఆవరణలో పెయింటింగ్, రంగులు-సున్నము వేయుట, ఫ్లెక్సీ ప్రింటింగ్, వైట్ పెండ్యాల్, గ్రీన్ మాట్స్, కూలర్లు, స్టాండ్ ఫ్యాన్‌లు సప్లై, ప్రత్యక్ష ప్రసారానికి ఐదు ఎల్ఈడీ టీవీలు ఏర్పాటు చేయుట, పబ్లిక్ టాయిలెట్స్ మేంటెనెన్స్ తదితర వాటికై లోయెస్ట్ సీల్డ్ కొటేషన్స్ కోరుతున్నామని ఈవో తెలిపారు. కావున ఆసక్తి కలవారు ఈనెల 17 మధ్యాహ్నం 12 గంటల లోపు కొటేషన్స్ సమర్పించాలని, ఇతర వివరాలకై దేవస్థాన కార్యాలయాన్ని సంప్రదించ వలసిందిగా కోరుతున్నారు.

జగిత్యాల వార్త

# శెకల్లలో ప్రజా గోస-బిజెపి భరోసా కార్యక్రమం

బుగ్గారం,(ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా గోస-బిజెపి భరోసా చేస్తున్న స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో భాగంగా ధర్మపురి అసెంబ్లీ పరిధి బుగ్గారం మండలం శెకల్ల గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేడమేని శ్రీధర్, శక్తి కేంద్రం ఇంచార్జీ నక్క పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ కార్యక్రమానికి స్వచ్ఛభారత్ రాష్ట్ర కన్వీనర్ మంచే రాజేష్ పాల్గొని మాట్లాడుతూ భారత ప్రధాని మోడి ప్రభుత్వం దేశంలో అనేక సంస్కరణలు తీసుకొని వచ్చి దేశాన్ని అగ్ర స్థాయిలో నిలిపినటువంటి నాయకుడు ప్రధానిమోడి అని, కరోనాతో ప్రపంచం మొత్తం గడగడలాడుతుంటే వ్యాక్సిన్ తయారీకి ప్రోత్స హించి, ఉచిత వ్యాక్సిన్ అందించిన ఘనత బిజెపి ప్రభుత్వానిదని, గ్రీన్ కళ్యాణ్ యువజన ద్వారా 80 కోట్ల మంది ప్రజలకు మూడు సంవత్స రాలుగా ఉచిత రేషన్ బియ్యాన్ని



ఇస్తున్నటువంటి ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమని, ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన గాలికి వదిలేసారని, రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని, ఉండటానికి ఇల్లు లేని పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని చెప్పి ఆ ఊసే లేకుండా పోయిందని, రైతులకు 24 గంటల కరెంటు అని చెప్పి ఎప్పుడొస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి వచ్చిందని, ఈ రాష్ట్రం గాడిన పడాలంటే, ప్రజలందరూ సుఖః శాంతులతో ఉండా లంటే, డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని, ఢిల్లీలో బిజెపి గల్లీలో బిజెపి ప్రభు త్వాలు ఏర్పడి నప్పుడే మరింత అభివృద్ధి జరుగు తుందని బిజెపి అధికారం లోకి వచ్చాక ఉచిత వైద్య ఉచిత వైద్యం ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం చేపడు తుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యక్షులు మద్దపల్లి శ్రీనివాస్, కార్యదర్శి వడ్లకొండ సత్య నారాయణ, యువ మోర్చా అధ్యక్షుడు బీపురుచెట్టి మధుకర్, పల్లెర్ల నరేష్, ఠాకూర్ అమర్ సింగ్బాల్, కమిటీల అధ్యక్షులు బంక రాము, గోలి లింగారెడ్డి, సిరిసేని వివేక్, పీతాంబర్, మనోజ్, సిపిలి రాజేందర్, మైదాం రమేష్, కళ్యాణం తిరుపతి, కుదుకల రంజిత్, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతులే మిన్న

జగిత్యాల,(ప్రభాతవార్త :



శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల పెండ్లి విషయంలో నిరుపేద తల్లిదండ్రులకు అండగా నిలిచి వివాహ కార్యక్రమంలో కొంత ఆర్థిక సహాయం అందించుటకై ఈ స్వచ్ఛంద సేవా సంస్థను నెలకొల్పారు. ఇట్టి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిరుపేద కుటుంబం గ్రామం లక్ష్మీదేవిపెల్లి, పునుగపాటి మన్నెమ్మ-కీ.శే శ్రీనివాస్‌ల కనిష్ట పుత్రిక మమత వివాహానికి రూ.10 వేలు, మోతె గ్రామానికి చెందిన కస్తూరి గంగారాం-విజయ ప్రథమ పుత్రిక జ్యోతి వివాహానికి రూ.10 వేలు శ్రీ భక్త మార్కాండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ద్వారా కస్తూరి శశిధర్ గీతా స్కిల్ హౌజ్ వారి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించారు. గీతా స్కిల్ హౌజ్ అధినేత కీ.శే కస్తూరి జగదీశ్వర్ జ్ఞాపకార్థం వారి కుమారుడు కస్తూరి శశిధర్ పెండ్లి పట్టుచీరలను వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ యువజ న స్వచ్ఛంధ సేవా సమితి అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కొక్కుల సుదర్శన్, సంగీత, శ్రీనివాస్, కొమాకుల సుదర్శన్, జోగ మల్లేషం, మావర్ల శంకర్, అలుస ధయాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కళాశాల వసతి గృహ అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గంజ్ రోడ్డులో గల ఎస్సీ కళాశాల బాలికల వసతి గృహం అధికారులపై సహా రక్షణ వేదిక జగిత్యాల జిల్లా శాఖ తరపున జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు సహారక్షణ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. వసతి గృహంలో గత సంవత్సరం అక్టోబర్‌లో దసరా సెలవుల్లో డే అండ్ నైట్ వాచ్‌మెన్‌లు లేకున్నా వారు విధుల్లో ఉన్నట్లు ధృవపత్రాలు జారీ చేసి వారికి పూర్తి జీతాలు చెల్లించారని తెలిపారు. ఈ విషయం ఆర్టీఐ ద్వారా అధికారులు స్వయంగా వెల్లడించారని, కావున కాంట్రాక్టర్లతో కుమ్ముక్కవడమే కాకుండా ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేసిన వారిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కలెక్టర్‌ను కోరినట్లు వివరించారు.

## రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

ధర్మపురి, (ప్రభాతవార్త :



రైతుల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని డిసిఎం ఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులకు వ్యవసాయ సాగు అవసరాల కోసం రూ.13 లక్షల 60 వేల విలువ గల చెక్కులను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. బావి తవ్వకం, పైప్‌లైన్ ఏర్పాటు కోసం ఇట్టి రుణాలను పంపిణీ చేయగా, ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు తాము తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లిస్తే తక్కువ వడ్డీ మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు. తీసుకున్న రుణాలను సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు షేర్ల రాజేశం, డైరెక్టర్లు ఎల్లాగౌడ్, పోశం, లక్ష్మీ, బుగ్గారం గ్రామ సర్పంచ్ సుమలత, సహకార సంఘం సీఈవో అయ్యోరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముంజంపెల్లిలో ప్రజాగోస-బిజెపి భరోసా కార్యక్రమం

ఎండపల్లి,(ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ముంజంపల్లి గ్రామంలో ప్రజాగోస-బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో శక్తి కేంద్రం ఇంచార్జీ వెల్గటూర్ మండల బిజెపి అధ్యక్షులు తంగళ్లపల్లి చక్రపాణి, జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు గాజుల మల్లేశం, జగిత్యాల జిల్లా కార్యదర్శి వెల్గటూర్ మండల ఇంచార్జీ పిల్లి శ్రీనివాస్, యువ మోర్చా మండల అధ్యక్షులు ప్రమోద్, ముంజంపల్లి బూత్ అధ్యక్షులు మందపల్లి శ్రీనివాస్, మారేడుపల్లి బూత్ అధ్యక్షులు బొమ్మగాని తిరుపతిగౌడ్, ఉండేడ బూత్ అధ్యక్షులు గంధం నారాయణ, బిజెపి నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది.

## రైతు వ్యవసాయ భూమి వేలం


కాల్వశ్రీరాంపూర్,(ప్రభాతవార్త :



మండలంలోని కునారంలో గ్రామంలో ఆ గ్రామానికి చెందిన దూలం సదానందం అనే రైతు తన భూమిని కేడీసీసీ బ్యాంకులో తాకట్టు పెట్టి 2016 సంవత్సరములో 12 లక్షల రుణమతీసుకొని కొంత సొమ్ము బ్యాంకులో కట్టగా మిగతాది 8,37,027 రూపాయలు కేడిసిసి బ్యాంక్ కు బాకీ ఉండగా అధికారులు ఆ గ్రామంలో శుక్రవారం వేలం పాట నిర్వహించారు. రైతు తీసుకున్న రుణం డబ్బులు బ్యాంకుకు చెల్లించకపోవడంతో ఆ రైతు యొక్క ఒక ఎకరం వ్యవసాయ భూమిని గ్రామ పంచాయతీ ఆవరణలో వేలం నిర్వహించారు. ఈ భూమిని వేలం వేసేందుకు 31 మంది రైతులు పాల్గొనగా పదిమంది రైతులు వేలం పాటలో పాల్గొనగా జాఫర్‌ఖాన్‌పేట గ్రామానికి చెందిన రైతులు నరిగె వినోద్ కుమార్ 13,05,00 రూపాయలకు ఎకరం భూమిని దక్కించుకున్నట్లు కేడీసీసీ బ్యాంక్ అసిస్టెంట్ రిజిస్టర్, సేల్ అధికారి వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ కరుణశ్రీ, ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్, సర్పంచ్ దొంకెన విజయ మొగిలి, ఉపసర్పంచ్ తిరుపతి, కునారం, కాల్వశ్రీరాంపూర్ సహకార సొసైటీ కార్యదర్శులు విజేందర్, కోలేటి శ్రీనివాస్, బ్యాంకు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## వికలాంగులు, వృద్ధులకు ఇంటి వద్దకే కంటి వెలుగు అద్దాల పంపిణీ


మల్యాల,(ప్రభాతవార్త :



మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కేంద్రానికి రాలేని పరిస్థితిలో ఉన్న వృద్ధులు వికలాంగులకు వారి ఇంటి వద్దకు వెళ్లి వైద్య సిబ్బంది కంటి అద్దాలను పంపిణీ చేశారు. గ్రామంలో 1716 మందికి కంటి వెలుగు పరీక్షలు పూర్తి చేశారు. ఇందులో 251 మందికి రీడింగ్ అద్దాలు అందజేశారు. మరో 240 మందికి కంటి చూపుకు తగిన అద్దాలను తెప్పించడానికి సిఫారసు చేశారు. గ్రామంలో కొందరు వృద్ధులు, వికలాంగులకు కూడా కంటి అద్దాలను పంపిణీ చేసేందుకు స్థానిక సర్పంచ్ కెల్లేటి మల్లమ్మ ఆధ్వర్యంలో వారి ఇంటి వద్దకు వైద్య సిబ్బందితో వెళ్లి పరీక్షలు జరిపి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య అధికారి రవిశంకర్, కంటి వెలుగు వైద్యులు దశరథ్, క్రాంతి శ్రీరాములు, స్థానిక నాయకులు కెల్లేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత దేశెట్టి కనకమ్మ సంస్మరణ సభ

ఓదెల,(ప్రభాతవార్త :



ఓదెల మండల కేంద్రానికి చెందిన నేత్రదాత దేశెట్టి కనకమ్మ(80)వారి నివాసంలో సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, కూతుర్లు సమ్మక్క, రాజేశ్వరిలకు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మినుగు సంతోష్, ఎస్ఎంఎస్ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు నేత్రదాత కుటుంబ సభ్యులకు, సదాశయ ఫౌండేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. వచ్చిన బంధుమిత్రులకు నేత్ర, అవయవ, శరీరదానాలపై డాక్టర్ భీష్మాచారి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిఖిల్, నవీన్ పాల్గొని, సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన దాత కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, డాక్టర్ వేణు అభినందనలు ధన్యవాదాలు తెలిపినారు.

మెటుపల్లి వార్త

# ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ కార్యక్రమం



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

బిజెపి రాష్ట్ర శాఖ నిర్వహిస్తునటువంటి 11వేల శక్తి కేంద్రాల్లో స్ట్రీట్ కార్నర్ సమావేశం సందర్భంగా పట్టణంలోని 18వ వార్డులో శక్తి కేంద్రం ఇంచార్జి తోకల సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు మొరపు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధాని మోడీ, దేశ ప్రజల కోసం 18గం.ల శ్రమిస్తున్నారాని భారతదేశానికి మచ్చలేని అవినీతి రహిత పాలన అందిస్తున్నారాని తెలిపారు. గ్రామ పంచాయితీలకు కేంద్రప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే గ్రామాలలో ఎల్ఈడి లైట్లు, సిసిరోడ్డులు, రైతు నివేదికలు, వైకుంఠదామాలు పలు అభివృద్ధి పనులు కేంద్రం ప్రభుత్వం వల్ల జరుగుతున్నాయని కరోనా సమయంలో రేషన్ బియ్యం ప్రతి వ్యక్తికి 5 కిలోల చొప్పున రేషన్ బియ్యంను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే రామగుండం ఎన్టిపిసి ద్వారా 8500కోట్లతో 4000మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మంజూరు చేశారాన్నారు. ప్రజా వైద్యం కోసం బిబినగర్‌లో ఎయిమ్స్ ఆసుపత్రిని ప్రారంభించారాని గత తొమ్మిది సం.లుగా తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిరాశ, అవినీతి కుటుంబ పాలన సాగుతుందని సిఎం కెసిఆర్ నిరుద్యోగ భృతి హామీ చేసి యువతకు అన్యాయం చేస్తున్నారాని విమర్శించారు. 317 జీవో తెచ్చి ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలను చిన్నభిన్నం చేస్తున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నాయకులు సుఖేందర్‌గౌడ్, ఇల్లెందుల శ్రీనివాస్, గుంటుక సదాశివ్, బిజెవై ఎం నాయకులు దొనికెల నవీన్, సురభి నవీన్, జెఎన్.సునీత వెంకట్, పూదరి అరుణ, గంప శ్రీను, కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, ఆర్మూర్ రంజిత్, శ్రీకాంత్, మద్దెల లావణ్య, రాజరెడ్డి, సుంకె ఆశోక్, లక్ష్మణ్, అనిల్‌గౌడ్, లోలపు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల కళ్ళల్లో వెలుగు నింపేందుకే కంటి వెలుగు శిబిరాలు

### ఎంపీపీ కూసుమట్ల రమాదేవి

ఎలిగేడు,ప్రభాతవార్త :



గ్రామాల్లో వృద్ధుల కళ్ళల్లో వెలుగులు నింపి కంటి సమస్యలను పరిష్కరించేందుకే తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జూలపల్లి కూసుమట్ల రమాదేవి అన్నారు. శుక్రవారం వడ్కాపూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. కుష్టి వ్యాధిపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పోషకాహారం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. జూలపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి సౌకర్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముగ్గరం రమేష్,సర్పంచి మహాంకాళి తిరుపతి,ఎంపీడీవో వేణుగోపాలరావు,జూలపల్లి వైద్యాధికారి సంపత్‌రెడ్డి,ఎంపీఒ కిరణ్,కంటి వెలుగు వైద్యుడు రత్నాకర్,ఏఎన్ఎం ఆశాలు పాల్గొన్నారు.

## కేసీఆర్ సేవాదళం గ్రామశాఖ అధ్యక్షుడిగా శ్రీశైలం యాదవ్

ఎలిగేడు,ప్రభాతవార్త :



కేసీఆర్ సేవాదళం సేవలు విస్తరించేందుకే గ్రామ గ్రామాన కమిటీలు వేస్తున్నామని కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఎలిగేడు శివాలయంలో కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్ ఆదేశాల మేరకు గ్రామశాఖ కమిటీని ప్రకటించారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా మండల శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షుడిగా కోట సమ్మయ్య,తంగెళ్ల శ్రీధర్,ప్రధాన కార్యదర్శిగా బాబు,శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా మండల అఖిల్,కవ్వంపల్లి ఆంజనేయులు, అమరగుండ అరవిందులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం మండల అధ్యక్షుడు బింగి రాజు,జిల్లా నాయ కుడు చాతల కాంతయ్య,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్,పిట్టల గట్టయ్య,టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద, సుభాష్ చౌరస్తా వద్ద నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై శుక్రవారం స్పెషల్ డ్రైవ్‌ను ఎస్సై ఉమాసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి స్పెషల్ డ్రైవ్‌లో నెంబర్ ప్లేట్ లేని 10 వాహనాలను సీజ్ చేసి, ఇతరా వాహనాలకు రూ.7500లు జరిమానా విధించారు. ఈ మేరకు ఎస్సై మాట్లాడుతూ వాహనాదారులు సంబంధితా పత్రాలు లేని వాహనాలను నడుపరాదని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడిపితే సీజ్ చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై రాములు, సత్యనారాయణ, డిస్ట్రిక్ గార్డ్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ గృహ వివరాల కోసం సహ చట్టం దరఖాస్తు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలోని అక్రమ గృహ నిర్మాణాల వివరాలు కావాలని కోరుతూ ప్రజా సమాచార అధికారి అయిన మెట్‌పల్లి మున్సిపల్ మేనేజర్ శేషుగారి వెంకటలక్ష్మికి సహచార హక్కు చట్టం కింద తెలంగాణ జన సమితి పట్టణాధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్ శుక్రవారం దరఖాస్తు పత్రం అందజేశారు. ఈమేరకు పసునూరి శ్రీనివాస్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని 26వ వార్డులో ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ఇళ్ళు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారాని మామూళ్ళ మత్తులో అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారాన్నారు. అనుమతి లేకుండా, అనుమతికి విరుద్ధంగా నిర్మించిన వాటిని తొలగించే విషయంలో మున్సిపల్, రెవెన్యూ, ఎన్‌ఫోర్స్ మెంట్ ఆధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారాని ఆరోపించారు. గత మూడేళ్లలో మెట్‌పల్లి పట్టణంలో అక్రమంగా నిర్మించి వివరాల్ని సేకరించి, వాటిని చట్టప్రకారం కూల్చివేయడానికి, నిర్లక్ష్యంతో పాటు అవినీతికి పాల్పడిన ఆధికారులపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని తెలిపారు.

## ఎస్టిలో చేర్చడంపై సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన వాల్మీకి బోయ సంఘ సభ్యులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో చేర్చుతూ శాసనసభలో సిఎం కెసిఆర్ తీర్మానం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ సిఎం కెసిఆర్‌కి జిల్లా వాల్మీకి బోయ సంఘం అధ్యక్షుడు ఏనుగు చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో చేర్చాలని దశాబ్దాలుగా పోరాడుతున్నామని ఈ పోరాటం ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లప్ప కమిటి వేయడం జరిగిందని, చెల్లప్ప కమిటి కూడా వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో చేర్చాలని సిఫారసు చేసిందని ఇట్టి సిఫారసుకు రాష్ట్ర శాసనసభలో వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో చేర్చుతూ చేసిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం హర్షణీయమని సిఎం కెసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూన్నట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొరె నర్సయ్య, బోయ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంచల నర్సయ్య, ఉపాధ్యక్షుడు కంది వెంకటేష్, అంజయ్య, జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి బొండ్ల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

ఇటీవల విడుదల చేసిన జెఈఈ మొదటి దశ మెయిన్స్ ఫలితాలలో మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి సాతర్ల రఘు అర్హత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.వెంకటేశ్వర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతిష్ఠాత్మక ఐఐటిలలో ప్రవేశం పొందేందుకు ఏటా నిర్వహించే జెఈఈ మెయిన్స్ పరీక్షలలో అర్హత సాధించిన విద్యార్థులకు జూన్‌లో నిర్వహించే అడ్వాన్స్ ఫలితాల ఆధారంగా ప్రవేశం కల్పించనున్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతూ మెయిన్స్‌లో అర్హత సాధించి ప్రభుత్వ కళాశాల విద్యార్థులందరికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని, ఉజ్వల భవిష్యత్‌ను పొందాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ రఘును శాలువతో ఘనంగా సన్మానించారు.

## ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో జిల్లా ఎస్పి భాస్కర్ సూచనల మేరకు ట్రాఫిక్ నియమకాలపై శుక్రవారం ఎస్సై ఉమాసాగర్ ఆధ్వర్యంలో కళాబృందం వీడియో ప్రదర్శిస్తూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వాహానాలను నడపాలని, 18సం.లు నిండని వారు వాహనాలను నడుపరాదని వాహనాలు నడిపే వారు లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అలాగే సంబంధితా పత్రాలు లేకుండా వాహానాలను నడపరాదని అట్టి వాహానాలను సీజ్ చేయబడునని తెలిపారు. రోడ్డు నియమాలను పాటిస్తూ వాహానాలను నడుపుతూ సురక్షితంగా గమ్యం చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన నిందితుడిని శిక్షించాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యలు చేస్తూ, దూషిస్తూ దుర్భాషాలాడిన హమారా ప్రసాద్‌ను కఠినంగా చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర మేష్ మాట్లాడుతూ ఇటీవల సోషల్ మీడియాలో బాబా సాహెబ్ అంబేద్కర్ కాలంలో నేను ఉంటే అంబేద్కర్‌ను కాల్చి చంపేవాడినని మాట్లాడుతూ దుర్భాషలాడుతూ వీడియో పోస్ట్ చేసిన హమారా ప్రసాద్ అనే వ్యక్తిని చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పెద్దిరెడ్డి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మగ్గిడి సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరిగడ్డ పెద్దలు, ఆర్గనైజింగ్ సెక్రటరి కోరుట్ల నరేష్, తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక కమలాకర్, అంబేద్కర్ సంఘాల నాయకులుదళిత రాజు, బాపురపు రాకేష్, శేఖర్, మహేష్, సతీష్, రామలక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలి

**- ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ మెంబర్ బదావత్ శంకర్ నాయక్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఎస్టీ స్పెషల్ డ్రైవ్‌లో కొత్తగా రిక్రూట్ అయిన బదిలీ వర్కర్స్ సింగరేణి సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలని ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ మెంబర్ బదావత్ శంకర్ నాయక్ సూచించారు. ఎస్టీ స్పెషల్ డ్రైవ్‌లో 3వ బ్యాచ్ కింద కొత్తగా రిక్రూట్ అయిన 43 మంది బదిలీ వర్కర్స్ ఎంవిటిసి ట్రైనింగ్‌లో భాగంగా ముందుగా సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గని ఆవరణలోని అమ్మవారికి శుక్రవారం పూజలు చేశారు. ముఖ్య అతిథిగా ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ మెంబర్ బదావత్ శంకర్ నాయక్ హాజరయ్యారు. ఎంవిటిసిలో ద్వారా ఇచ్చే శిక్షణను కొత్తగా రిక్రూట్ అయిన వారు చక్కగా తీసుకొని, పనిలో మెళకువలను నేర్చుకోవాలని సూచించారు. ఇక్కడ తీసుకున్న శిక్షణను పని స్థలాల వద్ద అప్లై చేసి, కంపెనీ నిర్దేశించే లక్ష్యాలను యాజమాన్యం రూపొందించే ప్రణాళి కబద్ధంగా రక్షణతో సాధించాలని వారికి సూచించారు. ఎస్టీ ఉద్యోగుల సంక్షేమానికి ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కృషి చేస్తుందని, ఎలాంటి సమస్యలున్నా తమను సంప్ర దించాలని సూచించారు. కార్యక్రమంలో ట్రైనింగ్ మెనేజర్ రంగారెడ్డి, ఆర్జీ 2 జనరల్‌సెక్రటరీ తిరుపతి నాయక్, వైస్ ప్రెసిడెంట్ ఉమేష్, మల్లికార్జున్, ఇతర కమిటీ మెంబర్స్ ఉన్నారు.



## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఉత్తర నక్షత్ర, సంకష్టహర చతుర్థి పర్వదినాలను పురస్కరించుకొని గురువారం రాత్రి యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అయ్యప్ప స్వామి మూల విరాట్‌కు అభిషేకాలు, సాయంత్రం గణపతి మూల విరాట్‌కు అభిషేకం, అష్టోత్తర సహిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అద్దంకి సారంగచారి గురుస్వామిచే పడి పూజ మహోత్సవాన్ని కన్నుల పండుగగా చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన లగిశెట్టి

**- అనుచరులతో తరలివెళ్ళి పార్టీలో చేరిక**

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :



పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన సెస్ మాజీ వైస్ చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్ బిజెపి పార్టీలో చేరారు. శుక్రవారం సిరిసిల్ల నుంచి తన అనుచరులతో కలిసి హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్ బిజెపిలో చేరారు. లగిశెట్టి శ్రీనివాస్‌కు బిజెపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ పార్టీ కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్‌లో ఉన్న శ్రీనివాస్ గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. మంత్రి కెటిఆర్ తనకు ప్రాదాన్యత ఇవ్వడం లేదనే ఉద్దేశ్యంతో పార్టీ మారారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆసెంబ్లీ పాలక్ రాణి రుద్రమ, బిజెపి జిల్లా అద్యక్షులు ప్రతాప రామకృష్ణ, పట్టణ అద్యక్షులు అన్నల్‌దాస్ వేణు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరంలో 132 మందికి పరీక్షలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం నారాయణపల్లె గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో శుక్రవారం 132 మందికి కంటి పరీక్షలు చేసి 11 మందికి రీడింగ్ అద్దాలను అందించినట్లు ఎలిగేడు వైద్యాధికారి నిస్సి క్రిష్టానా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు వైద్యాధికారి డాక్టర్ స్వప్నలతో పాటు ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## స్ట్రాటా బంకర్ పనులను పరిశీలించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిని జిఎం ఎ.మనోహర్ శుక్రవారం సందర్శించారు. గనిలోని పని స్థలాలను ఆయన ముందుగా సర్వే మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఎల్‌హెచ్‌డి, కంటిన్యూస్ మైనర్ ఉత్పత్తిపై అధికారులతో సమీక్షించారు. గనిలోకి దిగి 4వ సీమ్‌లో నూతనంగా నిర్మిస్తున్న స్ట్రాటా బంకర్ నిర్మాణం పనులను పరిశీలించారు. త్వరితగతిన బంకర్ నిర్మాణం పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న క్రమంలో గనికి కేటాయించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో గడువులోపే పూర్తి చేయాలని జిఎం ఎ.మనోహర్ సూచించారు. ఆయన వెంట ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గని మెనేజర్ రవి కిరణ్, సర్వే అధికారి అఫ్సర్ పాషా, సంక్షేమాధికారి ఓంకారి బాబు తదితరులున్నారు.

## పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి

**సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై చర్చించిన ఎంపీపీ రేణుకాదేవి**

ఓదెల,ప్రభాతవార్త :



మండల ప్రజా పరిషత్ కార్యలయ సమావేశ మందిరంలో ఎంపీపీ కునారపు రేణుకాదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల అధికారులు పాల్గొని శాఖల వారిగా వారి ప్రగతి నివేదికను తెలిపినారు.పలు అంశాలను చర్చించి వివిధ గ్రామాలలో మండల పరిషత్ జిల్లా గ్రామపంచాయతీల ద్వారా నిధులు కేటాయించగా ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడం సరైనది కాదని వెంటనే పెండింగ్‌లో ఉన్న పనులను సంబంధిత ఎంపీటీసీలు సర్పంచులు వెంటనే పూర్తి చేయాలని ఎంపీపీ రేణాకాదేవి సూచించినారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కే.రమేష్,ఎంపీడీవో జి.సత్తయ్య,ఎంపీటీసీలు జిల తిరుపతి,రాగిడి రవీందర్‌రెడ్డి,బోడకుంట లక్ష్మ,గోపు లావణ్య,తిప్పారపు శారధ,సర్పంచులు కర్క మల్లారెడ్డి,అంకం రమేష్,అంబాల సంధ్యారాణి,తెలుసూరి కొమురయ్య,కల్లేపల్లి సరిత,సామ మనమ్మ,పల్లె ఓదెలు,తిప్పారపు చిరంజీవి,గోవిందుల ఎల్ల స్వామి,కో ఆప్షన్‌సభ్యులు ఎండి సాహిద్ అలీ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యలను పట్టించుకొని రాష్ట్ర ప్రభుత్వం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :




రాష్ట్రంలో ప్రజా సమస్యలను బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బిజెపి నాయకులు చాడా సురేష్ రెడ్డి అన్నారు. ప్రజా గోస బిజెపి భరోసా అంటు జిల్లాలోని బూత్‌లలో శక్తి కేంద్రలలో ప్రజా గోస బీజెపి భరోసాతో స్ట్రీట్ కార్నర్ సమావేశాలు 149,151లలో శనివారం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబొయిన గోపి అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిలుగా చాడా సురేష్ రెడ్డి హాజరయ్యరు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు.అన్ని రంగాలలో విఫలమై ప్రజా సమస్యలను పరిష్కరించని ప్రభుత్వం గద్దె దింపాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల్లో భరోసా కల్పించేందుకు వీధి చివర సమావేశాలలకు శ్రీకారం చుట్టాడం జరిగిందన్నారు.వార్డులో ఎన్నో సమస్యలు ఉన్న మున్సిపల్‌చైర్ పర్సన్ పరిష్కరించడం లేదని అన్నారు. వార్డు కౌన్సిలర్ చనిపోయి 2 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు ఎన్నికలు నిర్వహించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ,శక్తి బూత్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జలపతిరెడ్డి కుటుంబానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సహాయం

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ రైతు జలపతిరెడ్డి తన ఇద్దరు కుమార్తెలతో పాటు తాను ఆత్మహత్య చేసుకొని మరణించిన జలపతిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జున్ను రాజేంధర్,పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,తాటిపర్తి దేవేంధర్‌రెడ్డి,తాటిపర్తి రామచంద్రరెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్‌బాబు,రాధకిషన్,వివిధ హోదాలో ఉన్న నాయకులు ఉన్నారు.

## జీవన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఏఎన్ఎంలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



శాసనమండలిలో సెకండ్ ఎఎన్ఎం సమస్యలపై మాట్లాడిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఎఎన్ఎంలు ఇంత వరకూ మా సమస్యపై మాట్లాడిన నాయకులు లేరు మొదటి సారి మా కోసం మాట్లాడినందుకు ధన్యవాదాలు అని తెలిపారు.

# రామగుండం కాంగ్రెస్‌లో, ఐఎన్‌టియుసి వేరు కుంపటి

- రాజుకు సహకరించని సీనియర్లు
- విజయవంతంగా కొనసాగుతున్న కాంగ్రెస్ యాత్ర
- శ్రీధర్‌బాబు జోక్యానికి కార్పొరేటర్ల విజ్ఞప్తి





**గోదావరిఖని, ప్రభాతవార్త :** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీలో ఐఎన్‌టియుసికి చెందిన నాయకులు పార్టీకి వేరు కుంపటి పెట్టారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర కార్యక్రమం గత అయిదు రోజులుగా రోజుకు రెండు డివిజన్లలో విజయవంతంగా కొనసాగుతుంది. పార్టీ తరుపున కార్యకలాపాలు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ నిర్వహిస్తుండగా, సీనియర్ ఐఎన్‌టియుసి నాయకులు బి.జనక్ ప్రసాద్ రామగుండం తెరపైకి వచ్చారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే కేటాయిస్తుందని ప్రచారం జోరుగా సాగుతుంది. ఇందులో భాగంగా ఆయన సింగరేణి బొగ్గు గనులపై గేట్ మీటింగ్‌లు పెట్టడం, కార్మిక వర్గంలో ఈ సారి తానే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అని ప్రచారం కూడా జరిగింది. అలాగే రామగుండం ప్రాంతంలోని గ్రామాలు, మండలాలకు ఆయన ప్రచారం విస్తరించింది. కాంగ్రెస్ పార్టీ జెండాతో కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఐఎన్‌టియుసి నాయకులు నియోజక వర్గం విస్తరించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఒక పిలుపు ఇచ్చింది. ఆ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా రాజ్‌ఠాకూర్ పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ హాత్ సే హాత్ జోడో కార్యక్రమం నిర్వహించాలని ఇచ్చిన పిలుపు మేరకు గోదావరిఖని ప్రాంతంలోని మున్సిపల్ డివిజన్లలో అభియాన్ యాత్ర కొనసాగుతుంది. ఈ యాత్రలో ఐఎన్‌టియుసి నాయకులు పాల్గొనడం లేదు. ఇతర ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేయడం లేదు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి మంచి ఊపు మీదకు వస్తుండగా ఇలా ఐఎన్‌టియుసి నాయకులు వేరు వర్గం లాగా ఉండటం సింగరేణి కార్మిక వర్గంలో చర్చనీయాంశంగా మారింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమం విజయవంతంగా జరుగుతుంది. ఈ అభియాన్ యాత్రలో కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులతో సహా మొత్తం కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, మహిళా కమిటీల నాయకురాల్లు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ లాంటి అన్ని కమిటీల నాయకులు హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో పూర్తి స్థాయిలో పాల్గొంటున్నారు. అయితే ఈ యాత్రలో ఐఎన్‌టియుసి నాయకులు బి.జనక్ ప్రసాద్, ఎస్.నర్సింహా రెడ్డి, పి.ధర్మపురి, వంగ లక్ష్మిపతి, కచ్చకాయల సదానందం, ఇతర నాయకులతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, హర్కార వేణుగోపాల్ రావు లాంటి సీనియర్ నాయకులతోపాటు ఎన్టీపీసీ, రామగుండం ప్రాంతానికి చెందిన మరో కాంగ్రెస్ పార్టీ, ఐఎన్‌టియుసి సీనియర్ నాయకులు బాబర్ సలీం పాషా, సీనియర్ కార్పొరేటర్ కొలిపాక సుజాత లాంటి వారు యాత్రలో పాల్గొనకుండా పోవడంతోపాటు వారు రాజ్‌ఠాకూర్‌కు మొదటి నుంచి కూడా సహకరించకపోవడం అంటి ముట్టనట్లు ఉండటం గమనార్హం. మరో ముఖ్యమైన ఇషయం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రాజకీయాలలో చురుకుగా పాల్గొంటున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి హర్కార వేణుగోపాల్ రావు కూడా రామగుండం అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నాను అని ఇక్కడ ఇటీవల ప్రకటించారు. అలాగే ఆయన పేరుతో సింగరేణిలో కేటాయించిన సింగరేణి క్వార్టర్‌లో ఉంటూ రామగుండం రాజకీయాన్ని జనక్ ప్రసైఆద్ నడిపిస్తున్న విషయం ఇక్కడి నాయకులందరికీ తెలుసు. తెర వెనుక నడుస్తున్న రాజకీయాలు మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు తెలియకుండానే జరిగితే ఆయన ఒకసారి ఈ రాజకీయాలపై జోక్యం చేసుకోవడం ద్వారా సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుందని పలువురు రాజకీయ వర్గాల శ్రేణులు భావిస్తున్నారు. ఎందుకంటే రామగుండం కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు శ్రీధర్‌బాబు జేబులోనే ఉన్నాయని అందరూ భావిస్తున్నారు. వాస్తవానికి శ్రీధర్‌బాబు మంత్రిగా బాధ్యతలు నిర్వహించక ముందు నుండి రామగుండం రాజకీయాలను ఆయన ఆధీనంలోకి వెళ్లాయనేది నగ్న సత్యం. రామగుండం తత్వ ద్వారా రాజకీయాలు ఒకేదారి వస్తాయని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అనుకుంటున్నారు. రాష్ట్ర రాజకీయాలను పరిగణలోకి తీసుకొని ప్రస్తుతం ఉన్న రామగుండం కాంగ్రెస్ పార్టీని శాసించే స్థాయిలో శ్రీధర్‌బాబు ఉన్నారని ఈ ప్రాంతంలోని రాజకీయ విశ్లేషకులు సైతం భావిస్తున్నారు.

# అసెంబ్లీలో రామగిరి భూనిర్వాసితుల ఆర్అండ్ఆర్ సమస్య

- లద్నాపూర్ భూనిర్వాసితుల న్యాయంకు ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు డిమాండ్



**రామగిరి,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:** మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా, ఓపిసి2 విస్తరణలో భాగంగా భూనిర్వాసితుల ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లింపుల సమస్యను మంథని ఎమ్మెల్యే దుద్ధిళ్ళ శ్రీధర్‌బాబు అసెంబ్లీలో లేవనెత్తారు. అదే విధంగా ప్రభావిత గ్రామలైన లద్నాపూర్, చందనాపూర్, సింగిరెడ్డిపల్లి, రచ్చపల్లిలోని నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్ళితే శుక్రవారం జరిగిన అసెంబ్లీలో మంథని ఎమ్మెల్యే దుద్ధిళ్ళ శ్రీధర్‌బాబు పాల్గొన్ని మాట్లాడారు. ఈసందర్భంగా మంథని నియోకవర్గంలోని రామగిరి మండలంలో గల సింగరేణి సంస్థ ఆర్జీ3 విస్తరణలో భాగంగా లద్నాపూర్ గ్రామంలోని 271మంది భూనిర్వాసితులకు చెల్లించే ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇప్పటివరకు వారికి అందలేదన్నారు. లద్నాపూర్ గ్రామంలోని గ్రామ ప్రజలు సింగరేణి ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి అర్హులని స్థానిక తాహసీల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు చెప్తున్నారన్నారు. అయినప్పటికి సింగరేణి సంస్థ వారు ప్రభుత్వ అధికారులపై, అదే విధంగా ప్రభుత్వ అధికారులు సింగరేణి అధికారులపై ఒకరిపై ఒకరు చేప్పుకుంటూ ప్రభావిత గ్రామం లద్నాపూర్ భూనిర్వాసితుల సమస్య సమస్యగానే మిగులుతుందన్నారు. దీంతో వారు గతంలో మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా ఓసిపి2 ఉపరితల గని విస్తరణ జరుగుతున్న ప్రాంతంలో రెండునెలలకుపైగా న్యాయం కొరకు ధర్నాలు చేపట్టారని గుర్తు చేశారు. అదే విధంగా గతంలో నియోకవర్గంకు వచ్చిన ఇద్దరు మంత్రులు కొప్పుల ఈశ్వర్, తన్నీరు హరీష్‌రావులకు గ్రామంలోని నిర్వాసితులతో కలిసి తానే స్వయంగా విన్నవించిన్నప్పటికీ సమస్యను పరిష్కరించలేదన్నారు. అలాగే మండలంలోని తదితర సింగరేణి సంస్థ విస్తరణలో ప్రభావిత గ్రామాలైనా చందనాపూర్,సింగిరెడ్డిపల్లి,రాచపల్లి గ్రామాల్లోని భూనిర్వాసితుల వివిధ సమస్యలను సభలో ప్రస్తావించారు. ఈసందర్భంగా వారికి వెంటనే న్యాయం చేయాలని అసెంబ్లీలో మంథని ఎమ్మెల్యే దుద్ధిళ్ళ శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు.

# పాదయాత్రను విజయవంతం చేయాలి




**చందుర్తి, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12వ తేదీ నుండి పాలకుర్తి నుండి పట్నం వరకు చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికులు తలపెట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు మల్యాల నర్సయ్య అన్నారు. శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలో పాదయాత్ర పోస్టర్‌ను గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. ఇందులో భాగంగా కనీస వేతనాల కోసం ఈ పాదయాత్ర చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 13వ తేదీన వేములవాడ నంది కమాన్ నుండి జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మామిడి నరేష్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# నోటిఫికేషన్లలో అభ్యర్థుల వయస్సు మినహాయింపు 2సం.లకు పొడగించాలి

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగనోటిఫికేషన్లలో అభ్యర్థుల వయసు మినహాయింపు 2సం.లకు పొడగించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత పది సం.లుగా ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు రెగ్యులర్‌గా ప్రకటించలేదని తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వంలో మొన్నటి వరకు కూడా ఉద్యోగ నియమకాల ఊసే లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల టిస్పీఎస్సి ద్వారా ప్రకటించిన నోటిఫికేషన్లలో అభ్యర్థుల వయో పరిమితి 18-44వయస్సుగా ప్రకటించారాన్నారు. చాలా మంది అభ్యర్థులు పలు ప్రభుత్వ శాఖలలో గత కొన్ని సం.లుగా కాంట్రాక్ట్ పద్దతిలో పని చేస్తున్నారాని ప్రభుత్వం ప్రకటించిన నోటిఫికేషన్లలో జనరల్ అభ్యర్థులు, కాంట్రాక్ బేసిస్ ఎంప్లాయిస్ దరఖాస్తు చేసుకునే అర్హత కొల్పోయారాన్నారు. గతంలో మాదిరిగా ప్రభుత్వం టిఎస్ పిఎస్సి ప్రభుత్వ ఎంప్లాయిస్‌కి 5సం.లు పొడగింపు ఇచ్చిన విధంగా అన్ని నోటిఫికేషన్లలో 2 నుంచి 3స.ల వయో పరిమితి పెంచి జనరల్ అభ్యర్థులుగా ఉన్న, కాంట్రాక్ట్ బేసిస్ ఎంప్లాయిస్‌గా కొనసాగుతున్న లక్ష మంది నిరుద్యోగులకు ఊరట కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవదళ్ అధ్యక్షుడు అందె మారుతి బాపూజీ, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, సీనియర్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, మహ్మద్ నసీర్‌లు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు విశ్రమించవద్దు

-బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి డా.జి.విజయరామారావు




**మానకొండూర్, ప్రభాతవార్త :** కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు విశ్రమించవద్దని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి డాక్టర్ జి.విజయరామారావు బీజేపీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలో శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ మంత్రి డాక్టర్ జి.విజయరామారావు పాల్గొని మాట్లాడుతూ నీళ్ల, నిధులు, నియామకాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ కుటుంబ పాలనలో బందీ అయ్యిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం 9ఏల్ల పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, మోసపూరిత హామీలు వాగ్దానాలతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కేసీఆర్ ప్రభుత్వ తీరును వైఫల్యాలను ఇంటింటికీ వెళ్లి బీజేపీ పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించాలన్నారు. 9ఏళ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఆగమైందని, ఆనాడు మిగులు బడ్జెతో ఉన్న తెలంగాణ, నేడు అప్పుల కుప్పగా మారిందన్నారు. కేసీఆర్ బీఆర్ఎస్ అనాలోచిత విధానాలు నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్రంలో ని అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగులు అనేక ఇబ్బందులు, సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక పేదోళ్ల బ్రతుకులు ఎక్కడ కూడా మారలేదని, కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. రైతుల రుణమాఫీ, ఉచిత ఎరువులు, నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు, కేజీ టు పీజీ, దళితులకు మూడు ఎకరాల భూమి, అసెంబ్లీ నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రి, జిల్లాకు ఓ సూపర్ స్పెషల్ ఆసుపత్రి, మండలానికి ముప్పై పడకల ఆసుపత్రి, 24గంటల విద్యుత్, డబుల్ బెడ్‌రూమ్‌లు, నిరుద్యోగ భృతి 3016లాంటి అనేక హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. నేడు దేశం బీజేపీ ప్రభుత్వం ప్రపంచంలోనే బలమైన శక్తిగా అవతరించిందన్నారు. తెలంగాణలో డబల్ ఇంజన్ సర్కార్ లక్ష్యంగా కాషాయ జెండా ఎగురవేయడం ధ్యేయంగా బీజేపీ నాయకులు కార్యకర్తలు సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతుంటే అవి ఎమ్మెల్యే రసమయికి కనపడకపోవడం, పరిష్కారం కోసం ఆలోచన కూడా చేయలేని స్థితిలో ఉండడం ధౌర్భాగ్యమన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యేలను శాశ్వతంగా తరిమి కొట్టడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధం కావాలన్నారు. మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు, మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, బీజేపీ నాయకులు మాడ వెంకట్‌రెడ్డి, మల్లేశం, భాస్కరాచారి, సమ్మిరెడ్డి, కళ్యాణ్‌చంద్ర, జగన్‌రెడ్డి, అజయ్‌వర్మ, డాక్టర్ పుల్లెల పవన్‌కుమార్, జయచందర్, కేశపట్నం మాడలాధ్యక్షుడు ఏనుగుల అనిల్, మల్లన్న, మియాపూర్ లక్ష్మణాచారి, శక్తి కేంద్ర ఇంచార్జి శ్రీనివాస్, సహాఇంచార్జ్ కొండ్ర సురేష్, బూత్ అధ్యక్షుడు బలరాం పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలో పీజీ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయాలి

**- పాలిటెక్నిక్ కళాశాలలో ఐటీ కోర్సులు తీసుకరావాలి**

**- అసెంబ్లీలో మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలోని బడగుబలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చదువుకుంటున్నారని వారికి ఉన్నత చదువులకోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని అందుచేత మంథని ప్రాంతంలో ప్రభుత్వం పరంగా పీజీ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కోరారు. శుక్రవారం అసెంబ్లీలో బడ్జెట్‌పైన చర్చసందర్భంగా ఆయన మంథని నియోజకవర్గానికి చెందిన పలు అంశాలపైన సుదీర్ఘంగా మాట్లాడారు. మంథని నియోజకవర్గంలోని మంథని, మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు అదనంగా ప్రభుత్వం నిదులు కేటాయించాలని వీటితో పాటు ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులకు అనువుగా ఉండేవిధంగా పీజీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుతా వ్నిని కోరారు. మంథని డిగ్రీకళాశాలలో అదనపు గదుల కోసం మహాదేవపూర్ డిగ్రీకళాశాల కాంపౌండ్‌వాల్ నిర్మాణం విద్యాశాఖ నుండి సత్వరమే నిధులు కేటాయించాలని ఆయన కోరారు. నియోజకవర్గంలోని కాటారం పాలిటెక్నిక్ కళాశాలలో ప్రస్తుతం విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఉండే కోరు ్సలు లేవని పాతకోరు ్సలతో విద్యార్థులకు ఉద్యోగపరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇక్కడ డిప్లమా ఆఫ్ కంప్యూటర్ సైన్సు, ఐటీ, ఐటిఎస్ కోర్సులు తీసుకరావాలని ఆయన ప్రభుత్వాన్నికోరారు. అదేవిధంగా మంథని మున్సిపల్ పరిధిలోని ఊర్ధూమీడియం పాఠశాలకు అనవైన స్థలాన్ని కేటాయించాలని మహాదేవపూర్ ఊర్ధుమీడియం పాఠశాలకు నిదులు కేటాయించాలని ఆయన కోరారు. అదేవిధంగా మన ఊరు మనబడి కింద నియోజవర్గంలోని అని ్న ప్రభుత్వ పాఠశాలలకు నిదులు కేటాయించాలన్నారు. ప్రతి ప్రభుత్వ,డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్నాభోజనం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలన్నారు.

మంథనిలో 59పాఠశాలలు ఉంటే కేవలం 19పాఠశాలలకే నిదులు కేటాయించారని మిగిలిన వాటికి కూడ కేటాయించాలన్నారు. ప్రతి ఎమ్మెలే ్యకు సిడిపి నిధులు రూ,10కోట్లు కేటాయించాలన్నారు.

**మంథని మున్సిపాలిటీలో ప్రజలపైన భారం పడకుండా టాక్సీలు ఉండాలి**

మంథని మున్సిపాలిటీలో వివిధ రకాల టాక్సీలు శాస్త్రీయ బద్దంగా లేకుండా ఇంటికి సంబంధం లేకుండా అ ధిక మొత్తంలో టాక్సీల రూపంలో వసూలు చేస్తున్నారని దీనివల్ల పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అసెంబ్లీలో శ్రీధర్‌బాబు ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చాడు. ప్రజలపైన భారం పడకుండా టాక్సీలను శాస్త్రీయబద్దంగా ఉండేవిధంగా చూడాన్నారు. అదేవిధంగా మంథని మున్సిపాలిటిలో డపింగ్ యార్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వైకుంఠ ధామాలకు నిదులు కేటాయించాలని, మున్సిపాలిటీలో ఉద్యోగ ఖాళీలను భర్తీచేయాలని ఆయన కోరారు. మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపైన దృష్టిసారించాలన్నారు. మెప్మాద్వార వడ్డీలేని రుణాలు అందరికి అందించాలన్నారు. మిషన్‌భగీరథ ద్వార ఇస్తున్న నీరు ప్రజలకు సరిపోవటం లేదని దీనిని పెంచాలన్నారు. కొత్త మున్సిపాలిటీలో రోడ్డువెడల్పు కార్యక్రమం ఇతర నిర్ణయాలు ప్రజల అభిప్రాయం తీసుకుని మాస్టర్‌ప్లాన్ డిజైన్ చేయాలని ఆయన మంత్రిని కోరారు.

**లద్నాపూర్ గ్రామంలో 27మందికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి**

మంథని డివిజన్‌లోని లద్నాపూర్ గ్రామంలో సింగరేణి భూనిర్వాసితులకు సంబంధించి ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీని ఇవ్వాలని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అసెంబ్లీలో పేర్కొన్నారు. ఈవిషయంపైన మంత్రులు హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకరావటం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా చందనాపూర్, సింగరేడిపల్లి, పెద్ద ంపేట, మంగళ్‌పల్లి గ్రామాలకు చెందిన భూనిర్వాసుతలకు పూర్తిస్థాయిలో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చారు. ఉద్యోగుల సిపిఎస్ విధానాని వెంటనే రద్దు చేయాలని వారికి డిఏలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరికి 1వ తేదీనే జీతాలు చెల్లించాలన్నారు. 317జివో ద్వార నష్టపోయిన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయుల సర్వీసురూల్స్ తీసుకవచ్చి ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ప్రతిపాఠశాలలో పిఇటిలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉదో ్యగుల ఈహెచ్‌ఎస్ విధానం ద్వార కేవలం నిమ్ ్స ఆసుపత్రిలోనే చికిత్స చేస్తు ్నారని ఇతర కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కెజిబివీ పాఠశాలల్లో చాలా చోట్ల వార్డెను ్ల లేక విదా ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుక వచ్చారు. యాదగిరి గుట్ట దేవాలయం మాదిరిగానే కాళేశ్వరం దేవాలయానికి నిధులు కేటాయించాలన్నారు. వరదల సమయంలో నష్టపోయిన మంథని ప్రాంత ప్రజలకు పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కేసీఆర్ అవినీతి పాలనను కూలదోస్తాం..

# ముందుకు రండి

**- మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా పిలుపు - ఘనంగా ప్రజాగోషా-బిజెపి భరోసా ప్రారంభం**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవినీతి పరిపాలన కొనసాగిస్తున్న కెసిఆర్ కుటుంబ పాలనను కూలదోయడానికి ప్రజలు ముందుకు రావాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా పిలుపునిచ్చారు. బిజెపి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాగోషా-బిజెపి భరోసా కార్యక్రమం స్థానిక పవర్ హౌస్ కాలనీలో కాశీ విశ్వేశ్వర శక్తి కేంద్రం ఇన్‌ఛార్జి అహంకారి భరత్ అధ్యక్షతనశుక్రవారం జరిగిన కార్నర్ మీటింగ్‌కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెతోపాటు రామగుండం నియోజక వర్గ ప్రబారీ ఆరుముల్ల పోచం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా అప్పయంగా మార్చిన కెసిఆర్ కుటుంబానికి బుద్ధి చెప్పడం కోసమే కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కెసిఆర్ కుటుంబాన్ని తరిమి వేసి, దేశ వ్యాప్తంగా సుపరిపాలన అందిస్తున్న నరేంద్ర మోడీ పరిపాలనను తెలంగాణ రాష్ట్రంలో తీసుకు రావాలంటే బిజెపి తెలంగాణలో కూడా అధికారంలోకి రావాల్సి న అవసరం ఉందని అన్నారు. దానికి బిఆర్ఎస్ చేస్తున్న అక్రమాలపై అనునిత్యం పోరాటం చేస్తున్న బిజెపి పార్టీకి మద్దతు పలికి రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకు రావడం కోసం తోడ్పడాలని పిలుపునిచ్చారు. దళితులను ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తు ఒకసారి దళిత ముఖ్యమంత్రి, ఇంకోసారి దళితులకు మూడు ఎకరాల భూమి అని మోసం చేసి ఈ తెలంగాణ రాష్ట్రంలో దళిత ద్రోహిగా కెసిఆర్ నిలిచారని, ఇప్పుడేమో దళిత బంధు అంటూ మళ్లీ నాటకం ఆడుతున్నారని, కేవలం బిఆర్ఎస్‌లోనే ఉన్న దళిత కార్యకర్తలకు దళిత బంధు ఇచ్చి దళితులను మళ్లీ ఓటు బ్యాంక్‌గా వాడుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు వ్యతిరేకించి బిజెపికి మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, మల్కాపూర్ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ కుమార్, 72వ బూత్ అధ్యక్షులు రాజు, బిజెపి నేషనల్ కౌన్సెల్ మెంబర్ వడ్డెపల్లి రాంచందర్, రైల్వే బోర్డు మెంబర్ క్యాతం వెంకట రమణ, మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సొమారపు లావణ్య, అసెంబ్లీ కో ఆర్డినేటర్ గాండ్ల ధర్మపురి, జనార్ధన్, బిజెపి కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శులు తడగొండ నర్సయ్య, పల్లికొండ నర్సింగ్, చుక్కల రాములు, దళిత మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోదాటి ప్రవీణ్, మాతంగి రేణుక, రాపోలు కుసుమకుమారి, ముళ్లపూడి ప్రతాప్, గుండబోయిన భూమయ్య, రాచకొండ కోటేశ్వర్లు, సునీల్, డేవిడ్ రాజు, గాండ్ల స్వరూప, బుంగ మహేష్, మంజూల తదితరులున్నారు.

## జాతీయ క్రీడా పోటీలకు గాయత్రి విద్యార్థి ఎంపిక



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జాతీయ స్థాయి క్రీడా పోటీలకు పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థి బాలసాని శ్రీకాంత్ ఎంపికయ్యాడు. ఈ నెల 11, 12న గోవాలోని మూడ్‌గోన్ ప్రాంతంలో జరిగే ఆల్ ఇండియా స్పోర్ట్స్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ పోటీల్లో శ్రీకాంత్ పాల్గొననున్నాడు. కళాశాల నుంచి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు శ్రీకాంత్ ఎంపిక కావడం యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు పోటీల్లో పాల్గొననున్న విద్యార్థి శ్రీకాంత్‌ను గాయత్రి విదా ్య సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ శుక్రవారం అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, లెక్చరర్స్ అభినందనలు తెలిపారు.

# ఓపెన్ కాస్ట్‌తో ఆగమవుతున్న ప్రజలు



**- హాత్ సే హాత్ జోడో యాత్రలో రాజ్‌ఠాకూర్ - 5వ రోజుకు చేరుకున్న పాదయాత్ర**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణికి చెందిన ఓసిపి 5 బ్లాస్టింగ్‌ల వల్ల అనేక ఆరోగ్య సమస్యలకు ప్రజలు గురవుతున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుపెండం కార్పొరేషన్‌లో హాత్ సే హాత్ జోడో యాత్ర శుక్రవారం విజయవంతంగా 5వ రోజుకు చేరుకుంది. 8, 29వ డివిజన్లలో ఈ సందర్భంగా యాత్రను కొనసాగించారు. ప్రతి ఇంటికి, ప్రతి గడపకు వెళ్లి పెద్దలను, పిల్లలను, విద్యార్థులను, యువకులను, కర్షకులను, కూలీలను, ఉద్యోగులను, వర్తకులను కలుపుకుపోతూ ప్రతీ ఒక్కరితో మమేకమయ్యి ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓసిపి 5 బ్లాస్టింగ్‌ల వలన దూళి కాలుష్యంతో ప్రజలు గుండె, కిడ్నీతోపాటు అనేక రకాల ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారని అన్నారు. ప్రశ్నించే వారిని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. దోపిడీ తప్ప రామగుండంలో జరిగిన అభివృద్ధి లేదని అన్నారు. ప్రజలు రాబోయే ఎన్నికల్లో రామగుండం ఎమ్మెల్యేగా మిమ్మల్నే గెలిపించుకుంటామని స్వచ్ఛందంగా ప్రజలంతా ముందుకు వస్తుండటంతో ఒక పక్క బావోద్వేగానికి గురవుతూ మరో పక ్క వారికి భరోసా కల్పిస్తూ రామగుండం ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత మీ కుటుంబ సభ్యునిగా, మీలో ఒకడిగా మన ప్రాంత అభివృద్ధి కోసం అనునిత్యం ప్రజాక్షేత్రంలో నిరంతరం శ్రమిస్తూనే ఉంటానని, మీకోసమే నా జీవితం, ప్రజా సేవకే నాజీవితం అంకితమని ఉద్వేగ పూరితంగా ప్రసంగించుకుంటూ ముందుకు సాగారు. గత 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ఎప్పుడూ ఎవరిని సహాయం కోరలేదని, కాకపోతే ఈసారి నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని, ఎన్నో ఏళ్ల నుంచి నిర్లక్ష్యానికి గురైన పారిశ్రామిక ప్రాంతానికి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని, నేను మాటల్లో కాదు చేతల్లోనే నా పనే సమాధానం చెపుతుందని అన్నారు. మాయ మాటలు చెప్పడం, నటించడం నాకు చేతకాదని, ఏదైనా ఫేస్ టూ షేస్ మాట్లాడుతానని, అవసరమైతే పారిశ్రామిక ప్రాంత ప్రయోజనాల కోసం నా ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టి పని చేసి చూపిస్తానని ఈ సందర్భంగా వార్డుల్లోని ప్రజలు తెలియజేసుకుంటూ దిగ్విజయంగా ముందుకు సాగుతున్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో ముఖ్యంగా మహిళలు ఎంతో అప్యాయతతో పలికరించారు. పాదయాత్రలో కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి, మారెల్లి రాజిరెడ్డి, గాదం విజయ, కాల్వ లింగస్వామి, దొంతుల లింగం, ముస్తాఫా, యుగేంధర్, ట్రాక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి, గట్ల రమేష్, ప్రవీణ్, శివ,సురేష్, వసంత్, హరీష్, వెంకటేష్, అన్వర్, వనమాల, గౌసియా, బాబీ, శ్రీకాంత్, మహేందర్, సతీష్, రమేష్, అజయ్ తదితరులున్నారు.



# కుటుంబ కలహాలతో హత్య

- అక్రమ సంబంధంతోనే గణేష్ హత్య...
- హత్య నిందితుల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ నాగేంద్రచారి




**చందుర్తి, ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రానికి చెందిన రాణవేణి గణేష్(30) యువకుడు ఈ నెల 7వ తేదీన అర్ధరాత్రి చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో దారుణ హత్యకు గురికాగా హత్యా నిందితులను శుక్రవారం చందుర్తి పోలీసులు అరెస్టు చేశారు. చందుర్తి సర్కిల్ కార్యాలయంలో వివరాలను డిఎస్పి నాగేంద్రచారి వెల్లడించారు. రుద్రంగి గ్రామానికి చెందిన గణేష్‌కు వేములవాడ గ్రామీణ మండలం వట్టెములకు చెందిన స్వప్నతో వివాహమైంది. వివాహమైనప్పటి నుండి గణేష్ భార్యతో పాటు కుటుంబ సభ్యులను వేధించడంతో పాటు ఇదే కుటుంబంలో వివాహిత మహిళతో బలవంతంగా వివాహేతర సంబంధం కొనసాగించగా కోపోద్రిక్తులైన గణేష్ భార్య కుటుంబ సభ్యులు కంట్లో కారంపొడి చల్లి గొడ్డలితో అతి దారుణంగా హత్య చేసినట్లు డీఎస్పీ తెలిపారు. గణేష్ భార్య స్వప్న గర్భిణైనప్పటికీ తరచూ మానసిక, శారీరక వేధింపులకు గురిచేయడంతో ఈ ఘటనకు పాల్పడినట్లు తెలిపారు. గణేష్ హత్యతో సంబంధం ఉన్న రాణవేణి లావణ్య, సింగరవేణి బుచ్చవ్వ, రాణవేణి భానుచందర్, మృతుడి భార్య స్వప్న, సింగరవేణ హరీష్, రాణవేణి శరత్‌చంద్రలను అరెస్ట్ చేశారు. స్వప్న అమ్మమ్మ నర్సింగాపూర్ గ్రామమైన రేగుల దేవవ్వ ఇంటిముందుకు వచ్చి తన భార్య, కొడుకును తనతో పంపమని గణేష్ తలపు కొట్టగా ఇంటిలో ఉన్న లావణ్య తలుపు తీయగా గణేష్ ఇంట్లోకి రాగానే అప్పటికే బుచ్చవ్వ అతని కంట్లో కారంపొడి కొట్టి గొడ్డలి, కత్తితో గణేష్‌పై అందరూ దాడిచేసి నరికి చంపినట్లు డిఎస్పీ తెలిపారు. హత్యపై పూర్తిస్థాయిలో విచారణ చేసి నిందితులను శుక్రవారం వేములవాడ బస్టాండు లో పట్టుకున్నట్లు తెలిపారు. హత్యకు వినియోగించిన గొడ్డలి, పదునైన కత్తి, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ క్షణికావేశంతో హత్యలకు పాల్పడవద్దని కోరారు. గ్రామాల్లో మారణాయుధాలు కలిగిఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో చందుర్తి సీఐ కిరణ్ కుమార్, ఎస్ఐ రమేష్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై బాలుడు మృతి



**తంగళపల్లి, ప్రభాతవార్త :** మద్యానికి బానిసై ఓ పదహారేళ్ల బాలుడు మృతిచెందిన సంఘటన తంగళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని కేసీఆర్ నగర్‌లో చోటు చేసుకుంది. మృతుని తల్లి వేముల కవిత తెలిపిన వివరాల ప్రకారం మండేపల్లిలోని కేసీఆర్ నగర్‌లో కవిత తన కుమారుడు వేముల లవన్ కుమార్(16), కుమార్తె వైష్ణవితో కలిసి కేసీఆర్ నగర్‌లో ఉంటుంది. ఆమె భర్త నాలుగు సంవత్సరాల క్రితం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుండి బీడీలు చుడుతూ కుటుంబ పోషణ భారాన్ని చూసుకుంటుంది. ఆమె కుమారుడు లవన్ కుమార్ సిరిసిల్లలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. గత ఆరు నెలలుగా లవన్ కుమార్ మద్యానికి బానిస కావడంతో ఆరోగ్యం పాడైపోయింది. ఈ క్రమంలో శుక్రవారం నాడు ఇంట్లో వాంతులు చేసుకుండగా సిరిసిల్ల ఆసుపత్రికి తరలించగా మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు మృతుని తల్లి కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.

# కంటి వెలుగును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపీపీ పడగల మానస**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని బస్వాపూర్ గ్రామంలో రెండోదశ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ పడగల మానస చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంధత్వ రహిత తెలంగాణ రాష్ట్రంగా మార్చడానికి చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సర్కార్ ఇప్పటికే ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. అనంతరం కంటి పరీక్షలు చేసుకున్న పలువురికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరజ ఎల్లం, ఎంపిటిసి కనకలక్ష్మి, సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ సత్తు శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మహేష్, బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు మోర నిర్మల, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బాలయ్య, యూత్ లీడర్ శోభన్ శ్రీనివాస్, తిరుపతి, వార్డు సభ్యులు, వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్‌రూంలకు భూమిపూజ

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని బాలమల్లుపల్లె గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన ఎడ్లవానికుంటలో దొరగొల్ల లలిత కనుకయ్య, దొరగొల్ల శ్రీమతి కొమురయ్యలకు డబుల్ బెడ్‌రూంలు మంజూరు కాగా డబుల్ బెడ్‌రూంల నిర్మాణాల కోసం స్థానిక సర్పంచ్ కస్తూరి లత తిరుపతిరెడ్డి, ఎంపిటిసి బైరినేని రాములు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి నాణ్యతతో డబుల్ బెడ్‌రూం ఇళ్ళను నిర్మించుకోవాలన్నారు.



## ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వాన్ని గద్దెదించాలి

**- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే శోభ**




**చందుర్తి, ప్రభాతవార్త :** ప్రజలను మభ్యపెడుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన బిజెపి స్ట్రీట్ కార్నర్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కిందన్నారు. చందుర్తి మండలంలో ఇప్పటివరకు ఒక్క డబుల్ బెడ్‌రూం కూడా నిర్మించలేదన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే జర్మనీలో ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టైం పాస్ ఎమ్మెల్యేకు వచ్చే ఎన్నికల్లో బుద్ధిచెప్పాలన్నారు. దేశంలో నరేంద్ర మోడీ హవా కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిలాగా పనిచేయాలన్నారు. కల్వకుంట్ల కుటుంబం దోపిడీదారుల కుటుంబం అయిందని, దళిత ముఖ్యమంత్రి హామీ మరిచిన ముఖ్యమంత్రికి వచ్చే ఎన్నికల్లో దళితులు బుద్ధి చెప్పాలన్నారు. కేంద్రం ఇస్తున్న నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మండల అధ్యక్షుడు పొంచెట్టి రాకేష్, బూత్ అధ్యక్షులు సిర్రం తిరుపతి, ఇంచార్జి క్యాతం దశరథరెడ్డి, సిరికొండ తిరుపతి, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, వేములవాడ ఎంపీపీ బండ మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసాంఘీక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలి



**తంగళపల్లి, ప్రభాతార్త :** సిరిసిల్ల రూరల్ సర్కిల్ పరిధిలో ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలు, అక్రమాలపై 100 డయల్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బి.ఉపేందర్ అన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తంగళపల్లి మండలంతో పాటు ఇతర మండలాల్లో పీడీఎస్ బియ్యం, మట్టి, ఇసుక ఇతర ఏదైనా రవాణా జరిగినప్పుడు కొంతమంది వ్యక్తులు ఆపి బెదిరించి డబ్బులు వసూళ్ళకు పాల్పడుతున్నట్లు సమాచారం అందిందని, చట్టాన్ని వ్యక్తిగతంగా చేతుల్లోకి తీసుకుంటే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత పోలీసుశాఖకు తెలియజేయాలని, వివరాలు తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

## ఎనిమిది ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**ఐనవోలు,ఫిబ్రవరి10,ప్రభాతవార్త** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఎనిమిది ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై గుగులోతు వెంకన్న శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నందనం ఆకేరు వాగు నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఎనిమిది ఇసుక ట్రాక్టర్లను వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై పట్టుకున్నట్లు తెలిపారు. సదరు యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే రసమయి అసెంబ్లీలో మాట్లాడినవన్నీ అబద్ధాలే

**-దళితులకు భూ పంపిణీపై బహిరంగ చర్చకు సిద్ధమా..**

**-బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం**



మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ నియోజకవర్గం పరిధిలో 1250 ఎకరాలు దళితులకు భూ పంపిణీ చేశామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అసెంబ్లీ సమావేశంలో మాట్లాడినవన్నీ మాటలు అబద్ధాలని దళితులకు భూ పంపిణీ పై బహిరంగ చర్చకు సిద్ధమా అని బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం ఎమ్మెల్యే రసమయికి సవాల్ విసిరారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిషాని రామచంద్రం మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు కేవలం మూడు మండలాల్లో మాత్రమే జరిగిందని సుమారుగా 300ఎకరాలు మాత్రమే భూ పంపిణీ ప్రభుత్వం చేసింద న్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ భూ పంపిణీ చేసిందేమో కొంత. 1250ఎకరాలు పంపిణీ చేశామని కొండంత గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. మానకొండూర్ అసెంబ్లీలో జరిగిన భూ పంపిణీ మీద బహిరంగ చర్చకు మానకొండూర్ నియోజకవర్గంలోని ఏ గ్రామంలోని చౌరస్తాలోనైనా, మండల కేంద్రంలోని పల్లెమీద చౌరస్తా, ఎక్కడికైనా చర్చకు బీఎస్పీ పార్టీ సిద్ధ మన్నారు. ఇప్పటికి డబుల్ బెడ్‌రూమ్ పథకం అమలు కాలేదని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో అసెంబ్లీ ఇంచార్జ్ కుమ్మరి సంపత్, అసెంబ్లీ అధ్యక్షుడు బోనగిరి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు మాతంగి మల్లేశం, ప్రధాన కార్యదర్శి నిషాని రాజమల్లు, కోశాధికారి వెంకన్నగౌడ్, మానకొండూర్ మండల కన్వీనర్ దాసారి కొమురయ్య, తిమ్మాపూర్ అధ్యక్షుడు గుర్రం సత్యనారాయణ, సెక్టార్ అధ్యక్షుడు కొమ్మగ్గ సాయి, ఎల్కపల్లి రమాకాంత్, మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ మేక సాయి తదితరులు పాల్గొన్నారు.

## విజువల్ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధులతో జిఎంల సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై హైదరాబాద్‌కు చెందిన విజువల్



టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధులతో సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్, జిఎం ఆర్‌అండ్‌డి కార్పొరేట్ ఎస్టీ ఎం.సుభానీ జిఎం ఛాంబర్‌లో శుక్రవారం సమీక్షించారు. జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం, అధిక రిజల్యూషన్ పర్యవేక్షణ కెమరా, హాజరు నిఘా వ్యవస్థ, వర్చువల్ రియాలిటీ మాడ్యూల్స్ పని తీరుపై కంపెనీ ప్రతినిధులు విశ్లేషించి వివరించారు. ఈ సంకేతిక పరిజ్ఞానం ద్వారా ఓసిపి 3 క్వారీ ఏరియాలో ఉన్న భారీ యంత్రాల పని తీరు, ఉద్యోగు ల, యంత్రాల రక్షణ, యోగా క్షేమాలు తెలుసుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, మెనేజర్ ఐటి సుబ్రహ్మణ్యం, విజువల్ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా పోటీలకు గాయత్రి విద్యార్థి ఎంపిక



పెద్దపల్లి, ప్రభాతవార్త.

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థి బాలసాని శ్రీకాంత్ ఎంపికయ్యాడు. ఈ నెల 11, 12న గోవాలోని మూడ్‌గోన్ ప్రాంతంలో జరిగే ఆల్ ఇండియా స్పోర్ట్స్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ పోటీల్లో శ్రీకాంత్ పాల్గొననున్నాడు. కళాశాల నుంచి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు శ్రీకాంత్ ఎంపిక కావడం యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు పోటీల్లో పాల్గొననున్న విద్యార్థి శ్రీకాంత్‌ను గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ శుక్రవారం అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, లెక్చరర్స్ అభినందనలు తెలిపారు.

## కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నీ ప్రారంభించిన ఎస్ఐ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నిర్వహిస్తున్న కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మండలంలోని రాగినేడు, బొంపల్లి గ్రామాలకు చెందిన జట్లు తలపడ్డాయి. ఈ పోటీలకు బసంతనగర్ ఎస్ఐ శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం టాస్ వేసి పోటీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యం, మానసికోల్లాసానికి దోహద పడుతాయని, క్రీడా రంగంలో కూడా మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు కొయ్యడ సతీష్ గౌడ్, కౌన్సెలర్ పెంచాల శ్రీధర్, దేవానంద్ నవీన్, తలారి సాగర్, చొప్పరి అన్వేష్, వెన్నం రవీందర్, తాళ్ల కల్యాణ్, శ్రీధర్, షఫీ, సల్లు భాయ్, సంతోష్, క్రీడాకారులున్నారు.

## గీత కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు

**- సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం జిల్లా యువజన అధ్యక్షులు తాళ్లపల్లి విష్ణు గౌడ్**



ముత్తారం, ప్రభాతవార్త.

గీత కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించి నందుకు ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం జిల్లా యువజన అధ్యక్షులు తాళ్లపల్లి విష్ణు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. చనిపోయిన, చెట్ల పై నుంచి కింద పడిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా పెంచాలని, మెడికల్‌కు సంబంధించి చాలా విషయాలను అసెంబ్లీలో మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రస్తావించారని విష్ణు గౌడ్ తెలిపారు. అంతేగాకుండా నీరా పాలసీతోపాటు అనేక అంశాలపై ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కృషి పట్ల తాళ్లపల్లి విష్ణు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు రుణ పడి ఉంటామని విష్ణు గౌడ్ పేర్కొన్నారు.

## మౌళిక వసతులు కల్పించాలని వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఎస్సీ బాలుర, బాలికల హాస్టల్స్‌లో మౌళిక వసతులు కల్పించాలని ఎస్సీ సంక్షేమాధికారికి ఎబివిపి నాయకులు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎబివిపి జిల్లా కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ జిల్లాలో ఎబివిపి పోరాటాల కారణంగా నూతన ఎస్సీ బాలుర, బాలికల కళాశాల, హాస్టల్స్ మంజూరు అయ్యాయని, జిల్లాలో మంజూరు అయిన హాస్టల్స్‌ను వెంటనే ప్రారంభించాలని, లేకపోతే ఆందోళనలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అజయ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారం సందీప్, కీసరి మహేష్, వేల్పుల నాగచంద్ర, పెద్దపల్లి నగర కార్యదర్శి బండి రాజశేఖర్, జిల్లా ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ ప్రవీణ్, నాయకులు శ్రీపతి సాయి తేజ, అరవింద్ తదితరులున్నారు.

## మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ తొలి మేయర్, ప్రస్తుత మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలను మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షులు యాసర్ల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో గోదావరిఖని పోచమ్మ మైదానం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ జన్మదిన కేక్‌ను కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ దళితుల ఆశాజ్యోతి మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ అని, ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు మాచర్ల శ్రీనివాస్, ఈర్ల ప్రేమ్‌కుమార్, జూల అఖిల్, పులిపాక వెంకటేష్, ఈదునూరి నర్సింగ్, పెద్దపల్లి వార్త స్టాఫ్ రిపోర్టర్ ఆరెల్లి మల్లేష్, నాయకులు తుంగ రాజ్‌కుమార్ తదితరులున్నారు.




## ఎస్‌సిఇయు 16వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని వర్క్‌షాప్, జిడికె 11వ గనిలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు 16వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి మెండే శ్రీనివాస్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల వల్ల సింగరేణి కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న ఈ సందర్భంలో గోదావరిఖని కేంద్రంగా మార్చి 12, 13 తేదీల్లో రాష్ట్ర మహాసభలను నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్మికుల సమస్యలపై చర్చించి మహాసభల్లో పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు. మహాసభల విజయవంతం కోసం ఆర్థిక, హార్దిక సహాయ, సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో నాయకులు పిఆర్.చారి, జెల్లా గజేంద్ర, నంది నారాయణ, సంతోష్ కుమార్, మల్యాల శ్యామల, బొద్దుల ఓదెలు, తాళ్ల అరణ్య, అన్నం శ్రీనివాస్, ఇప్పల్లపల్లి సతీష్ కుమార్, ఆడేపు కిషోర్, పొనగంటి రవి, మినుగు లింగయ్య, సమ్మయ్య, వడ్లాల ప్రసాద్, పలేటి నరేష్, వంశీ, రాజా, రాజశేఖర్, దామోదర్ రెడ్డి, మందల బిక్షపతి, రాకూరి రవి, మామిడి శరత్ తదితరులున్నారు.

## యువకులకు క్రికెట్ బ్యాట్ల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలోని యువకులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు క్రికెట్ బ్యాట్లను అందజేయాలని కెసిఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కాపుపాకల రమేష్ కోరగా, వెంటనే స్పందించిన ఆయన కెసిఆర్ సేవా దళం జిల్లా అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చాతళ్ల కాంతయ్య ద్వారా శుక్రవారం క్రికెట్ బాట్లను అందించారు. బ్యాట్లను అందజేయాలని కోరగానే స్పందించి అందజేసిన బొద్దుల లక్ష్మణ్‌కు గ్రామ యువకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళం జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, నాయకులు కారుపాకల రమేష్, ఆరెపల్లి రఘు, రాకేష్, గుర్రాల వాసు, సతీష్, గడ్డం రాకేష్ తదితరులున్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థికాసహాయం

ప్రభాతవార్త,గంగాధర...

గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన చిందం లచ్చయ్య ఇటీవల ఆనారోగ్యంతో మరణించగా,అదే గ్రానికి ఎందిన కొలకాని హన్మండ్లు గుండెపోటుఓ మరణించగా కొత్త జయపాల్‌రెడ్డి మిత్రమండలి సభ్యులు మృతుల కుటుంబాలకు 5వేల చొప్పున ఆర్థికాసహాయం అందించారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సేవాసంఘం ప్రధానాకార్యదర్శి తాడిచెర్ల శ్రీనివాస్,మిరతమండలి సభ్యులు గుర్రం రాజు,జాలి శ్రీనివాస్‌రెడ్డి,చిన్న చక్రపాణి,దూస శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాగజ్‌నగర్,(ప్రభాతవార్త) :

కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ కాగజ్‌నగర్ టౌన్ ఏఈ కమలాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కేవి సబ్‌స్టేషన్ నెలవారి మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## మర్లపెల్లిలో ప్రారంభమైన ప్రజాగోస- బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్

బోథ్, (ప్రభాతవార్త):



మండలంలోని మర్లపెల్లిలో శక్తి కేంద్రాల వారీగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ధ్యేయంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు. కుటుంబ మోసపూరిత పాలనను అంతమొందించి బీజేపీ ప్రభుత్వ రావడమే ధ్యేయంగా ప్రజలకు తెలిసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడె మానాజీ, మండల అధ్యక్షులు సుభాష్, సూర్య పాటిల్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు అశోక్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు చట్లతుల కృష్ణ, లడేవార్ తుకారం, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మానాల శేఖర్, కార్యదర్శి రంజిత్ సింఫ్, బోథ్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ బోరే రవీందర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కార్యకర్తలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

నేరడిగొండ, (ప్రభాతవార్త):



రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నేరడిగొండ వార్డు సభ్యులు సాబ్లే సంతోష్‌సింగ్, రాథోడ్ రాజశేఖర్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్‌ను ఇస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆ హామీని తుంగలో తొక్కి విద్యుత్ కోతలు విధిస్తుందని విమర్శించారు. రైతులకు 24గంటలు పాటు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో మాత్రం విఫలమైందన్నారు. రైతులకు 7నుంచి 8 గంటల పాటు కూడా కరెంటు ఇవ్వడం లేదని విమర్శించారు. అసలు కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో కూడా చెప్పలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ మాటలు నమ్మి రబీ పంట సాగు చేస్తున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సమస్యలు ఏర్పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని లేని యెడల అధికార పార్టీ ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు సాబ్లే సంతోష్‌సింగ్, రాథోడ్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## షోకాజ్ నోటీసులను ఖండిస్తున్నాం

ఆదిలాబాద్, (ప్రభాతవార్త):

జూమ్ ఆన్‌లైన్ సమావేశానికి హాజరు కాలేదనే కారణంతో ప్రధానోపాధ్యాయులకు ఇచ్చిన షోకాజ్ నోటీసులను ఖండిస్తున్నామని టీఎస్ యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. స్వామి, వి. అశోక్‌లు అన్నారు. వెంటనే నోటీసులను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయులు ఆన్‌లైన్ సమావేశానికి హాజరు కాకపోవడానికి కారణం సమాచార లోపమేనన్నారు. ఇది తెలిసి కూడా ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. అధికారుల తప్పిదాలను హెచ్‌ఎంలపై రుద్దడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అత్యవసర సమావేశాలకు ఫోన్ ద్వారా సమాచారం అందించి భౌతికంగా నిర్వహిస్తేనే బాగుంటుందని కోరారు.

## జిల్లా కలెక్టర్‌గా హేమాంత్

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త) :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాగా హేమంత్ సహదేవరావు నియ మితు లయ్యారు. శుక్రవారం ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి దీనికి సంబంధించిన జీవోను జారీ చేశారు. నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా విధులు నిర్వహిస్తున్న హేమంత్‌ను కుమ్రం భీం జిల్లాకు జిల్లా కలెక్టర్‌గా నియమించారు. గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన రాహుల్‌రాజ్ ఆదిలాబాద్‌కు బదిలీ కావడంతో అప్పటి నుండి మంచిర్యాల జిల్లా కలెక్టర్ సంతోష్ ఇంచార్జిగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. నూతన జిల్లాకు వస్తున్న కలెక్టర్ హేమంత్ గతంలో కుమ్రం భీం జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు.

## వరి పంటలు పరిశీలన

దహెగాం,(ప్రభాతవార్త) :



దహెగాం మండలంలోని అయినం, దహెగాం, గిరివెల్లి గ్రామాలలో వరి పంటలను శుక్రవారం వ్యవసాయ విస్తరణ అధికారులు శోభన్, వెన్నెల, సుష్మితలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలోని కొన్ని చోట్ల వరి పంటలలో తెగుళ్ల ఏర్పడ్డాయని త్వరగా నివారణ చర్యలు చేపట్టాలని లేకుంటే పంట నష్టం వాటిల్లే అవకాశం ఉందని అన్నారు. వరి పంటలోని తెగులుకు కార్బండిజంతో కలిపి మాంకోజెబ్ 250 గ్రాములు ఎకరానికి, పోషక లోపం ఉంటే ఎంపికె పౌడర్ 13-0-45 50 గ్రాముల మైక్రో న్యూట్రిక్ ఫార్ములా-4 250 గ్రాములను కాండం తొలుచు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 250 గ్రాములు ప్రతీ ఎకరానికి పిచికారి చేయాలని, కోరోజిన్ ఎకరానికి 60ఎంఎల్ పిచికారి చేయాలన్నారు. పంటలకు తెగుళ్లు వస్తే త్వరగా నివారణ చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## యుడైస్‌పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

వాంకిడి,(ప్రభాతవార్త) :



వాంకిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాంకిడిలో యుడైస్‌పై మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి మనోజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కో ఆర్డినేటర్ రాథోడ్ సుభాష్ సందర్శించి ప్రతీ ఒక్కరూ పాఠశాల యొక్క వివరాలను యుడైస్ యందు పొందుపర్చాలని, యుడైస్‌ను కాంప్లెక్స్ స్థాయిలో 11వ తేదీ వరకు మండల స్థాయిలో, 12వ తేదీ వరకు జిల్లా స్థాయిలో, 13వ తేదీ వరకు పూర్తి చేయాల్సి ఉందని ఉపాధ్యాయులందరూ నిర్ణీత సమయంలో ఆన్‌లైన్‌లో యుడైస్ పూర్తిచేయాలని అలాగే మండలంలోని మన ఊరు మనబడి కార్యక్రమంలో ఎంపికైన పాఠశాలల అన్ని పనులు మార్చి నాటికి పూర్తి చేయాలని, బయోమెట్రిక్ హాజరును సకాలంలో వేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రధానోపాధ్యాయులు జగదీష్, చంద్రమౌళి, డీఆర్‌పిలు సందీప్, విజయబాబు, సునిల్, సిసిఓ వెంకటేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## పోలీస్ అధికారుల అధికారిక ఫోన్ నెంబర్‌ల మార్పు

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త) :

జిల్లాలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారుల అధికారిక ఫోన్ నెంబర్లు మార్పు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పోలీస్ అధికారుల వద్ద ఉన్న అధికారిక నెంబర్లు ఇకపై పనిచేయవన్నారు. ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఈనెల 11 నుండి కింద తెలుపబడిన కొత్త అధికారిక ఫోన్ నెంబర్‌లలో పోలీస్ అధికారులు అందుబాటులో ఉంటారని జిల్లా ఎస్పి తెలిపారు. జిల్లా ఎస్పి 8712670500, జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ 8712670501, జిల్లా అదనపు ఎస్పి ఏఆర్ 8712670502, ఆసిఫాబాద్ డిఎస్పి 8712670503, కాగజ్‌నగర్ డిఎస్పి 8712670504, ఇన్స్పెక్టర్ ఆసిఫాబాద్ టౌన్ 8712670506, ఇన్స్పెక్టర్ కాగజ్‌నగర్‌టౌన్ 8712670507, సీఐ కాగజ్‌నగర్ రూరల్ 8712670508 మరింత సమాచారం కోసం జిల్లా టోల్ ఫ్రీ నెంబర్ 8712670561 సంప్రదించాలని తెలిపారు.

## 15 నుండి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త) :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 15వ తేదీ నుండి మార్చి 2వ తేదీ వరకు జనరల్, ఒకేషనల్ కోర్సుల పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల లాగిన్లలో హాల్ టికెట్లు, బ్యాచ్ వారిగా లిస్టులు డౌన్‌లోడ్ చేసుకొని విద్యార్థులకు తేదీల వారిగా వివరాలు తెలియజేయాలని తెలిపారు. విద్యార్థులకు తేదీల వారిగా సబ్జెక్టుల వివరాలు తెలియజేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా జనరల్ 20 కేంద్రాలు, ఒకేషనల్ 11 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమవారం చీఫ్ సూపరింటెండెంట్లు, నిర్వాహకులకు శిక్షణ నిర్వహించి పరీక్షల సామాగ్రి అందజేసినట్లు తెలిపారు. అన్ని కళాశాల ప్రిన్సిపాళ్లు సకాలంలో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని కోరారు

## మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం

**- శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, (ప్రభాతవార్త)



సింగరేణి యాజమాన్యం ఉద్యోగులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి అన్నారు. శుక్రవారం నస్పూర్ పట్టణంలోని గోదావరి ఇంటెక్ వెల్‌లో నూతన 190హెచ్‌పి వర్టికల్ టర్బైన్ పంపును జియం బి.సంజీవ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ రాబోవు వేసవి కాలం దృష్ట్యా శ్రీరాంపూర్ పరిసర ప్రాంతాల ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అదనపు పంపును ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజియం (సివిల్) శివరావు, డిజియం (ఏరియా వర్క్‌షాప్) చంద్రశేఖర్ రెడ్డి, సివిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న సీఐ

ముధోల్, (ప్రభాతవార్త) :



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని శుక్రవారం రోజున ము ధోల్ సర్కిల్ ఇ న్స్‌పెక్టర్ వినోద్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శిం చుకున్నారు. ఆల యానికి చేరుకున్న వారిని ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహింపచేశారు. అర్చకులు వీరికి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు.

## గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని కుచులాపూర్ గ్రామంలో పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షురాలు కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ వారు ఏర్పాటు చేసిన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. అనంతరం పశువైద్యాధికారి డాక్టర్ దూద్‌రామ్ రాథోడ్ మాట్లాడారు. తమ కట్టని పశువులకు డాక్టర్‌ను సంప్రదించి గొడ్డు బారీతనం నుంచి కాపాడి పరీక్షించుకొని ఏదకు వచ్చే విధంగా చేసుకొని, కృత్రిమ గర్భదార ద్వారా మేలురక దూడలను పొందవచ్చున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మోహితే ప్రభ, రాజేశ్వర్, దేవరావు, గీసా మల్లయ్య, రణ్వీర్‌యాదవ్, వామన్, సిబ్బంది సౌమ్య, స్వామి, విజయ్, సాయి, గంగన్న, రాజు, సుదర్శన్ పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

బేల, ప్రభాతవార్త:



మండలంలోని పాఠన్ గ్రామంలో నాబార్డు సౌజన్యంతో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాబార్డు ఎస్ఓ అశోక్ మాట్లాడుతూ బ్యాంకుల నుంచి పొందే పంట రుణాలు, మహిళ సంఘాలు రుణాలు నిర్ధారిత సమయంలో చెల్లించి వడ్డీ రాయితీ పొందాలన్నారు. తాము సంపాదించిన సంపాదనలో కొంత బ్యాంకులలో పొదుపు చేయాలని, ప్రతి ఖాతా కలిగినటువంటి వ్యక్తి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా బ్యాంకుకు వెళ్లకుండానే ఇంటి దగ్గర బ్యాంక్ లావాదేవీలు చేసుకోవచ్చున్నారు. మీకు ఫోన్ ద్వారా ఎవరైనా ఓటీపీ, పిన్ నెంబర్లు అడిగిన ఎట్టి పరిస్థితుల్లో చెప్పకూడదని బ్యాంక్ సిబ్బంది ఎవరు కూడా మీ వ్యక్తిగత ఓటీపీగానీ ఏటీఎం పిన్ నెంబర్లు గానీ అడగరన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫైజుల్లా ఖాన్, బ్యాంక్ సిబ్బంది హరీశ్, అయ్యుబ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### 5వ తరగతి

## గురుకుల ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

బోథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల కళాశాల బాలికలు బోథ్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బీఎం స్వర్ణలత తెలిపారు. 5వ తరగతిలో 80 సీట్ల కోసం దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. ఈనెల 9 నుంచి మార్చి 6 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలి పారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23న ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అన్ని జిల్లా కేంద్రంలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## గ్రామాల్లో మొక్కలను కాపాడాలి

బోథ్, ప్రభాతవార్త:

ప్రతి శుక్రవారం గ్రామాల్లో మొక్కలకు వాటర్ డే నిర్వహించి మొక్కలను కాపాడాలని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బోథ్ స్థానిక రైతు వేదికలో పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల అభివృద్ధిలో తోడ్పాటు కోసం సమావేశం ఏర్పాట చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. గ్రామాల్లో ఉన్న పల్లె ప్రకృతి వనాలను, బృహత్ పల్లి ప్రకృతి వనాలను అందంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్త సేకరించి సిగ్రిగేషన్ షెడ్‌లో నాణ్యమైన ఎరువులు తయారు చేసి రైతులకు పంపిణీ చేయాలన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు గ్రామాలకు సకాలంలో వెళ్లి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని సూచించారు. బోథ్ మండలాన్ని జిల్లాలోనే ఆదర్శ మండలంగా ఉంచాలని పేర్కొన్నారు. సమావేశంలో డీపీఓ, ఎంపీడీఓ, ఎంపీఓ, ఏపీఓ, టీఏలు పాల్గొన్నారు.

## మాలీలకు ఎస్టీ హోదా తీర్మానం అభినందనీయం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆర్థిక, సామాజిక, రాజకీయ విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబడ్డ మాలీ కులస్తులకు ఎస్టీ హోదా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వానికి అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం కేసీఆర్‌కు సంఘ రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 22 సంవత్సరాలుగా మాలీలు ఎస్టీ హోదా కోసం అనేక పోరాటాలు చేశారని, అది గమనించిన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే, ఇతర జిల్లా ఎమ్మెల్యేలు తీర్మానం చేసినందుకు వీరికి ఎప్పుడు మాలీ సంఘం రుణపడి ఉంటుందని తెలిపారు. సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలీ సంఘం రాష్ట్ర, జిల్లా నేతలు శ్యామ్ రాయి, సాంబన్న శేండే, విజయ్ చంద్ర శేఖర్, ముంగాజీ, నారాయణ, వసంత్‌రావు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

తాంసి, ప్రభాతవార్త:

కుమారుడి ఆరోగ్య బాగాలేదని మనస్తాపంతో మద్యానికి బానిసై వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన తాంసి మండలంలో కప్పర్ల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన మామిడి రాజేందర్ (45) గురువారం సాయంత్రం 5గంటల ప్రాంతంలో ఇంటి నుంచి వెళ్లిన రాజేందర్ ఎంత సేపటికి రాక పోగా కుటుంబీకులు గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. శుక్రవారం ఉదయం గాలించగా గ్రామ శివారులోని పంట చేనులో శవమై కనిపించాడు. ఈవిషయం తెలుసుకున్న పోలీసులు ఘటనరా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. భార్య సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ గణపతి తెలిపారు.

## కేజీబీవీలో ఘనంగా ఫేర్వెల్ పార్టీ

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో కేజీబీవీలో ఉపాధ్యాయులు ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో నృత్య ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఉపాధ్యాయులు ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని జడ్పీటీసీ అనిల్ జాదవ్‌కు వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యాయులు వారి ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని అంతేకాకుండా చాలా సంవత్సరాల నుంచి కాంట్రాక్ట్ పద్ధతిలో మా ఉద్యోగాలను కొనసాగిసుతన్నామని తెలిపారు. కనీసం ఇప్పుడైనా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని మిమ్మల్ని విన్నపించుకుంటున్నామని తెలిపారు. అలాగే ఉద్యోగికి జీవిత బీమా రూ.10లక్షలు, ఆరోగ్య బీమా రూ.5లక్షలు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, స్థానిక సర్పంచ్ పెంట వెంకటరమణ, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను పజల్లోకి తీసుకువెళ్లాలి

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

నిర్మల్ మండలంలోని తల్వేద గ్రామంలో బీజేపీ ప్రజాగోస, బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా జరిగిన శక్తికేంద్రం కార్నర్ సమావేశాన్ని శుక్రవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు సుహాసిని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.

# ఆదిలాబాద్ వార్త

## నిరుపేద కుటుంబాలకు పింఛన్ల పంపిణీ

ఉట్నూర్, ప్రభాతవార్త:



ప్రతినెల అలాగేగ ఈనెల కూడా సఫా బైతుల్ మాల్ ఉట్నూర్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు పింఛ్లను పంపిణీ చేశారు. ఉట్నూర్ సీఐ సైదారావు, ఉట్నూర్ ఎస్సై సుమన్‌భరత్ చేతులతో అందించారు. సఫా బైతుల్‌మాల్ ఉట్నూర్ పనులను మెచ్చుకొని సీఐ, ఎస్సై మెంబర్ తీసుకున్నారు. ఈకార్యక్రమంలో సఫాబతుల్‌మాల్ ప్రెసిడెంట్ మౌలానా రిజ్వాన్ అసది, వైస్ ప్రెసిడెంట్ మౌలానా మజూర్, సాజిద్ సిద్దికి, హాఫీజ్‌బాయ్, మిర్జా బేక్, కమర్ బై, మాలిక్‌బాయ్, అహమద్ బియాబాని, మున్నాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల రోడ్డు సమస్యలను పరిష్కరించండి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీ గిరిజన గ్రామాల రోడ్డు సమస్యలను వెంటనే పరిష్కరించాలని తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్క బాపురావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని వడగావ్ గ్రామ పంచాయతీ పరిధిలోని జెండాగూడ గ్రగామంలో ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి పర్యటించారు. గ్రామస్తులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామం ఏర్పడి ఏండ్లు గడుస్తున్నా సమస్యల పరిష్కారం కావడం లేదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. తదనంతరం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్క బాపురావు మాట్లాడారు. ఏండ్లు గడుస్తున్న ఆదివాసీ గిరిజన గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ఆదివాసీల సంక్షేమ కోసం ఏర్పడిన ఐటీడీఏ సైతం సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. వెంటనే జెండాగూడ గ్రామానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టి, రోడ్డు మంజూరు చేయాలని కోరారు. ఇటీవల సరైన రోడ్డు మార్గం లేక దారి మధ్యలో మరణించిన విద్యార్థికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పటేల్ గోవింద్‌రావ్, ఎంపీటీసీ మధుకర్, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు భారత్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పుర్క చిత్రు, భగవంతరావ్, రాధాబాయి, కళ్యాణలక్ష్మి, పోచుబాయి, భీంరావ్, బాపురావు, జంగు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బలరాం జాదవ్‌కు గ్రామస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలం లోని ఖోడద్ గ్రామానికి చెందిన బాజీరావు బాబా భక్తులు, శబరిమాత భక్తులు తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్‌ను గ్రామానికి ఆహ్వానించారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శబరిమాత ఆలయాన్ని బలరాం సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామస్తులు ఐక్యంగగా ఉంటే గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని బలరాం అన్నారు. పిలవగానే వచ్చిన బలరాంను గ్రామస్తులు సన్మానించారు. బలరాంతో పాటు బీజేపీ మండల అధ్యక్షులు స్వామి, ఉపాధ్యక్షులు ధనుంజయ్, ప్రధాన కార్యదర్శి దేవన్న, కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలి

నెల్లికుదురు (ఇనుగుర్తి), ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండలంలోని చిన్నముప్పారం గ్రామంలోని తాళ్ళగడ్డ సమీపంలో అదనపు ట్రాన్స్‌పార్మర్‌ను ఏర్పాటు చేయాలని శ్రీరామగిరి నెల్లికుదురు మండలంలోని శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న విద్యుత్ అధికారులను కోరారు. శుక్రవారం ఈ మేరకు విద్యుత్ ఏఈ భార్గవికి రైతులతో కలిసి వినతి పత్రం అంద చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామంలో తాళ్ళగడ్డ సమీపంలో ట్రాన్స్ ఫార్మర్ ఉందని, దానికి ఓవర్ లోడ్ కారణంతో మోటర్లు కాలిపోతుండటంతో, అదనపు ట్రాన్స్ పార్మర్ కోసం డిడిలు తీశామన్నారు. మంజూరై స్థంబాలు నాటే సమయంలో ఓ రైతు తన భూమిలో స్థంబాలు నాటోద్దని ఫిర్యాదు చేశాడనే నెపంతో అధికారులు పనులు నిలిపివేశారన్నారు. కానీ ఫిర్యాదు చేసిన వ్యక్తి అక్కడ ఏలాంటి భూమిలేదని నేడు ఏఈకి వివరించినట్లు తెలిపారు. పిర్యాదు చేసిన భూమి సహకారం సంఘంనకు చెందిందని అట్టి భూమిలోనుండి విద్యుత్ స్థంబాలు పొవడానికి సహకారం సంఘం చైర్మెన్‌గా మాకు ఏలాంటి అభ్యంతరం లేదని తెలుపుతున్నామన్నారు. వెంటనే పనులు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు వాసం వెంకన్న, బొల్లం వెంకటేశ్వర్లు, ఆది చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## క్రాఫ్‌లోన్ రెన్యువల్ గడువు పెంచాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

సహకార బ్యాంక్‌లో తీసుకున్న రుణాలను రెన్యువల్ చేసుకునేందుకుగాను కొద్ది రోజులు క్రాఫ్‌లోన్ రెన్యువల్ గడువు పెంచాలని నెల్లికుదురు సహకార బ్యాంక్ డైరెక్టర్ జె మంగిలాల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.... బ్యాంక్‌లో తీసుకున్న రుణాలను రెన్యువల్ చేసుకోవడానికి ప్రస్తుతం పంటలకు పెట్టుబడి సీజన్ ఐనందున కొద్ది రోజులు గడువు ఇచ్చినట్లైయితే ఏలాంటి ఇబ్బంది లేకుండా రెన్యువల్ చేసుకోవడానికి రైతులు సుముకంగా ఉన్నారన్నారు. కానీ నేటితో 10 ఫిబ్రవరి, 2023తో గడువు ముగిసిందని బ్యాంక్ వారు తెలుపడంతో ఏమి చేయలేక చెల్లించే స్థితిలో రైతులు లేరన్నారు. ప్రభుత్వం ఈ విన్నపాన్ని పరిగణలోకి తీసుకుని గడువుపెంచాలని డిమాండ్ చేశారు.

## రుణాల రెన్యువల్ గడువు పెంచాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



సహకార బ్యాంక్‌లో తీసుకున్న క్రాఫ్‌లోన్ రుణాల రెన్యువల్ గడువు పెంచాలని నెల్లికుదురు సహకార బ్యాంక్ డైరెక్టర్ మంగిలాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ....ప్రస్తుతం రైతులు తమతమ పంటలకు పెట్టుబడి పెట్టుకునే సమయం ఐనందున ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, 10 ఫిబ్రవరి 2023తో క్రాఫ్‌లోన్ రెన్యువల్ గడువు ముగిసినట్లు అధికారులు చెప్పనందున, ఈ సమయాన్ని కొన్ని రోజులపాటు గడువుపెంచాలని అధికారులను కోరారు.

## గూడూరు హైస్కూల్‌లో స్వయంపాలన

గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



గూడూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా అవతారమెత్తి తరగతి గదుల్లో పాఠాలు బోధించారు. పాఠశాల హెచ్ఎంగా, డిఇఓగా, ఎమ్మెల్యే పాత్రలను సమర్థవంతంగా పోషించిన విద్యార్థులు ఉపాధ్యా యులను మెప్పించారు. ఈ సందర్భంగా పాఠ శాల హెచ్ఎం పొడెం కాంతారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి పాఠ్యాంశాల బోధనలో ఉపాధ్యాయులు అవలంబిస్తున్న నూతన విధానాల గురించి తెలుసు కునేందుకు స్వయం పాలన దినోత్సవం ఎంతగానో ఉపయో గపడుతుందన్నారు. ఈ వేడుకలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. స్వయంపాలన దినోత్సవంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశనం చేసారు.

## చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### -భారత మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రేగుంట చంద్రకళ

నర్సూర్, ప్రభాతవార్త

చట్ట సభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని మహిళల రక్షణ కోసం మహిళా పోలీస్ స్టేషన్లో మండలానికి ఒకటి ఏర్పాటు చేయడంతో పాటు మహిళల కోసం ప్రత్యేక సమాఖ్య జిల్లా కార్యదర్శి రేగుంట చంద్రకళ అన్నారు. శుక్రవారం స్థానిక నర్సయ్య భవన్‌లో నర్సూర్ మండల భారత మహిళా సమాఖ్య మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రేగుంట చంద్రకళ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు గడుస్తున్నా ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహిళలు తిరిగి ఇంటికి చేరే వరకు ప్రాణాలు అరచేతిలో పెట్టు కోవాల్సిన పరి స్థితులు ఉన్నా యన్నారు. నిర్భ య లాంటి చట్టా లు వచ్చినా ప్ప టికి మహిళలపై వరకట్న వేధిం పులు, హత్యలు, అత్యాచారాలు ఆగడం లేదన్నా రు. ఇటీవల మంచిర్యాల ము న్సిపల్ కమీ షనర్ బాలకృష్ణ సతీమణి జ్యోతి ఆత్మహత్య ఇం దుకు నిదర్శనమని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నస్పూర్ మండల నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షురాలుగా జంజర్ల ఉమా, ప్రధాన కార్యదర్శిగా అచ్చ విజయ, కోశాధికారిగా లింగం జమున, కౌన్సిలర్ సభ్యులుగా యాద లక్ష్మీ, మద్దె పద్మ, విజయ, కాదాస్ పద్మ, సమీరా, అచ్చ సుజాత, భాగ్యలక్ష్మీ, అంజలి, నిరోష, శైలజ, స్వప్న, అనూష, వైష్ణవిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బొల్లం సోని, సహాయ కార్యదర్శులు బియ్యాల భవాని, పాల్గొన్నారు.

## కార్పొరేట్ రంగానికి ఊడిగం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

ఖిలావరంగల్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:



కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు కార్పోరేట్ శక్తులకు అనుగుణంగా పాలన సాగిస్తున్నాయని యం సిపిఐ(యు) వరంగల్ నగర కార్యదర్శి గద్దం నాగార్జున ఆరోపించారు. శుక్రవారం నాయకులతో కలసి తహశీల్దారుకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జనాభా దామాషాను విస్మరించి కార్పోరేట్,పెట్టుబడిదారి వర్గాల ప్రయోజనాలను బడ్జెట్ ఉందని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో సుంచు జగదీశ్వర్, మాలి ప్రభాకర్, గోరంటాల శరత్‌బాబు, నలువెల రవి, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## తల్లిని నరికి చంపిన కేసులో నిందితుల అరెస్టు

జనగామ, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :



ఆస్తి విషయంలో తల్లిని నరికి చంపిన కేసులో కుమారుడు, కోడలు ఇద్దరిని అరెస్టుచేసినట్లు డీసీపీ సీతారాం తెలిపారు. శుక్రవారం డీసీపీ సీతారాం ఆదేశాల మేరకు ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల అరెస్టును చూపారు. ఈసందర్భంగా డీసీపీ సీతారాం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామ మండలంలోని మరిగడి గ్రామానికిచెందిన కురాకుల మణెమ్మ(55) భర్త భర్తరాజయ్య పదిహేనేళ్ల క్రితం మృతిచెందగా కొడుకు కన్నప్ప, కుమార్తెలావణ్యను అప్పటి నుంచి పెంచి పెద్దచేసిందన్నారు. కాగా, వీరికి 12ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, ఐదేళ్ల క్రితం కన్నప్పకు జనగామకు చెందిన కళ్యాణితో వివాహం జరిగిందని తెలిపారు. ఏడాదిన్నర తరువాత లావణ్య భద్రాచలంలోని కొత్తగూడెంకు చెందిన సాయికుమార్‌తో వివాహం జరిగిందన్నారు. కాగా, వారి భార్యభర్తల మధ్య గొడవ జరుగుతున్నందున దసరా ముందునుంచి తల్లిగారి ఇంటివద్ద ఉంటున్నదని, భర్తతో గొడవల వల్ల తల్లిగారి ఇంటివద్దనే ఉండటం, తనకు పుట్టిన బాబుకు ఎలాంటి ఆర్థికపరమైన ఆధారం లేకపోవడంతో తనకు ఆర్థిక ఆధారంకోసం ఉన్న భూమిలో నాలుగు ఎకరాలు కొడుకుకు తెలువకుండా కుమార్తెకు మణెమ్మ రిజిస్ట్రేషన్ చేసింది. దీంతో ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. వారం రోజుల క్రితం సైతం గొడవ జరిగిందని, ఈ గొడవలో మణెమ్మ తలకు గాయాలు కాగా, పోలీస్‌స్టేషన్‌లో కేసుకూడా నమోదు అయ్యిందని తెలిపారు. నిందితుడు కన్నప్ప కేసు నమోదు అయ్యిందన్న విషయం తెలిసి చనిపోతానని బెదిరించి ఉరివేసుకోవడానికి ప్రయత్నించాడని, ఈసంఘటనపై ఆస్పత్రిలో చికిత్స కూడా తీసుకున్నాడన్నారు. ఆ తరువాత నిందితులు కన్నప్ప, అతని భార్య కళ్యాణి ఇద్దరు అత్తగారి ఇంటివద్దనగామలో పడుకుని ఇంటికి వచ్చి తిరిగి భూమిని తనపేరుపై రిజిస్ట్రేషన్‌చేయాలని కోరగా తల్లి కొడుకుల మధ్య గురువారం ఉదయం మళ్లీ గొడవ జరిగింది. ఈక్రమంలో పథకం ప్రకారం వారి వెంట తెచ్చుకున్న కత్తితో కళ్యాణి తన భర్తను ప్రేరేపించడంతో నిందితుడు కత్తితో మణెమ్మ మెడపై నరికి హత్యచేశారు. ఈవిషయమై జనగామ పోలీస్‌స్టేషన్‌లో మణెమ్మ కుమార్తె లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు కాగా, అనంతరం నిందితుడు జనగామ పోలీస్‌స్టేషన్లకు లొంగిపోయాడు. శుక్రవారం ఉదయం నిందితురాలు కళ్యాణి పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోవడంతో వారిద్దరిని జ్యుడిషియల్ కస్టడికి పంపించడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎస్ఐలు జీనత్, రఘుపతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన రెడ్డి సంఘం అధ్యక్షులు

మంగపేట ఫిబ్రవరి10, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన మహేష్-సంధ్య కుమార్తె ప్రియాంక వివాహం వైభవంగా జరిగింది. ఈవివాహానికి ములుగు జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు మాసిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. శుక్రవారం జరిగిన వివాహానికి రెడ్డి సంఘం నుండి పెద్ద ఎత్తున హాజరైనారు. నూతన వధూవరులు ప్రియాంక-వెంకట్‌రెడ్డి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మార్పుల వెంకట్‌రెడ్డి, మార్పుల దయాకర్‌రెడ్డి, తుకుంట్ల మైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేలాల జాతర ఏర్పాట్లు పకడ్బంధీగా నిర్వహించాలి

**-రాజస్వ మండల అధికారి వేణు**

మంచిర్యాల, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని జైపూర్ మండలంలో ఈ నెల 18,19,20 తేదీలలో నిర్వహించే వేలాల జాతర ఏర్పాట్లకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని రాజస్వ మండల అధికారి వేణు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్.డి.ఓ కార్యాలయంలో వేలాల జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ వేలాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మండల తహసిల్దార్ ఏర్పాట్లు ఎప్పటికప్పుడు పర్య వేక్షించాలని, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో మౌళిక ఏర్పాట్లు చేయాలని, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన మందులతో పాటు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. జాతరలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, విద్యుద్దీపాలు, గోదావరి పుష్కరఘాట్లలో పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో వేలాల జాతరకు వెళ్ళేందుకు వివిధ ప్రాంతాల నుండి అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణ కొరకు అగ్నిమాపక యంత్రాలతో సిద్ధంగా ఉండాలని, మత్స్య శాఖ ఆధ్వర్యంలో గోదావరి తీరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ ఈత గాళ్ళను అందుబాటులో ఉంచాలని తెలిపారు. నీట పారుదల శాఖ ఆధ్వర్యంలో జాతర కోసం వచ్చే భక్తుల కొరకు గోదావరి తీరంలో త్రాగునీరు, మూత్రశాలలు, తాత్కాలిక స్నాపు గదులు, దుస్తులు మార్చుకునే గదులను ఏర్పాటు చేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి స్థాయి ఏర్పాట్లతో జాతర విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ.రమేష్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



అభివృద్ధి పనుల్లో అధికారులు జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో ఆయాశాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా తమవంతు బాధ్యతగా సకాలంలో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మండలాల తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లను పరిచయం చేసుకుని ఆయా మండలాల్లో ఉన్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న పనులు, తహసిల్దార్ కార్యాలయ వివరాలు, సిబ్బంది వివరాలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఆయా మండలాల్లోని పాఠశాలలను సందర్శించి నాణ్యత ప్రమాణాలు, మెనూ ప్రకారం భోజనం, పరిశుభ్రత తదితర వాటిపై పరిశీలించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని, అలాగే పిల్లలతో కలిసి భోజనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డిఆర్వో లోకేష్, ఆర్డీవో స్రవంతి, రవికుమార్, తహసిల్దార్లు, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ పథకాలపై నీరుగారుస్తున్న కేసీఆర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నరేంద్రమోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నీరుగారుస్తున్నారని ఆదిలాబాద్ మాజీ జడ్పి చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు ప్రజాగోస బీజేపీ భరోసా పేరుతో శక్తి కేంద్రస్థాయి కార్నర్ మీటింగ్‌ను తల్వేద గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ గ్రామాలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంటే వాటిని ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కదారి పట్టిస్తున్నాడని, మోడీ చేపట్టిన స్వచ్ఛభారత్, సీసీ రోడ్డు, వీధి దీపాలు, ఉపాధిహామీ పథకం ఇలాంటి పథకాలతో పాటు రైతుల కొరకు ఫసల్ భీమా యోజన కింద పండించిన పంటలకు గిట్టుబాటు ధర, ఎరువులను సబ్సిడీ ధరలలో అందించడం, కిసాన్ సమ్మాన్ నిధి లాంటి ఎన్నో పథకాలను మోడీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం 24 గంటలు కరెంటు ఇస్తానని చెప్పి మోసం చేస్తూ 4 గంటలు కూడా కరెంటు ఇవ్వడం లేదని, రైతుల పంటలు ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను గద్దెదించి బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, బీజేపీ సీనియర్ నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీధర్, తోకల అనీల్, పోశెట్టి, అంజుకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు



ముథోల్, ప్రభాతవార్త :

ముథోల్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రోజున వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డా.ఆకాష్ గడ్డాలే విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఏఎన్ఎం విజయ, ల్యాబ్ టెక్నీషియన్ గణేష్ విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ శాతాన్ని పరీక్షించారు. అనంతరం వారికి ఐరన్ మాత్రలను పంపిణీ చేశారు. విద్యార్థులు వ్యాధుల పట్ల అప్రమత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లవీణ, ఉపాధ్యాయులు, హెల్త్ సూపర్‌వైజర్లు రోజా, దత్తురాం, గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షులు ఛాతరాజు, డా.దుర్గాప్రసాద్, ఏఎన్ఎంలు మంజుల, నరుబాయి, కల్పన, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ వార్త

# పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన సీఐ శ్రీనివాస్

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం రోజు సీఐ శ్రీనివాస్ తనిఖీ చేసి పలు కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేసులపై బాధితులకు త్వరగా న్యాయం చేయాలని, నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్రోలింగ్ చేపట్టాలని తెలిపారు. సీఐ వెంట ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి, ఏఎస్సై వసంత్, మనోజ్, విఠల్, రాధిక, వినోద్, ప్రేమ్‌సింగ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్‌చేయాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్‌చేసి, అతనిపై పీడీయాక్ట్ కేసు పెటాలని అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు రసమళ్ల అశోక్ అన్నారు. శుక్రవారం రోజు నిర్మల్ పట్టణంలోని ఐబీలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో హమారా ప్రసాద్ వ్యాఖ్యలను ఖండిస్తూ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా రసమళ్లఅశోక్ మాట్లాడుతూ హమారా ప్రసాద్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రసాద్‌పై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అడ్డుపడుతున్న ఇలాంటి వ్యక్తుల కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బానోత్ గోవింద్ నాయక్, రాష్ట్ర నాయకులు జాదవ్ అశోక్, బహుజన ముక్తి మ ఓర్చా జిల్లా అధ్యక్షులు కాంబ్లె సూర్యకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# చించోలి(బి)లో ప్రమాదం అంచునా మురికి కాలువ

సారంగాపూర్, ప్రభాతవార్త :



చించోలి(బి) గ్రామంలోని మురికి కాలువ ప్రమాద అంచున ఉందని, నిత్యం వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు కొనసాగుతుంటాయని, ఈ రోడ్డుగుండానే వాహనాల రాకపోకలు సాగు తుంటాయని గ్రామస్థులు తెలిపారు. ఈదారి ఇరుకుగా ఉండడంతో ఎదురెదురుగా రెండు వాహనాలు వాస్తే ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగడమే కాకుండా రోడ్డు ప్రమాదాలు కూడా సంభవించాయని గ్రామస్తులు తెలిపారు. అలాగే అడెల్లి పోచమ్మ దేవస్థానంకు వెళ్లాలంటే ఇదే దారిన వెళ్లాలి. రోడ్డు పక్కనే మురికి కాలువ వలన ఎందరో మంది ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. మురికి కాలువ వేరే దారిలో మళ్లిస్తే బాగుంటుందని గ్రామస్థులు, మండల ప్రజలు, అడెల్లి పోచమ్మ భక్తులు కోరుకుంటున్నారు.

# మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతి పత్రం అందజేసిన తండావాసులు



**ఓదెలు,ప్రభాతవార్త :** మండలంలోని లంబడి తండా గ్రామ అభివృద్ధి కొరకై శుక్రవారం హైదరబాద్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ను కలిసి లంబాడి తండా గ్రామపంచాయతీ 1.లంబాడి తండా నుండి తారకరామ కాలనీ ఏడు కిలోమీటర్ల తార్‌రోడ్డు, 2.లంబాడి తండా నుండి సమ్మక్క సారలమ్మ గద్దె వరకు ఐదు కిలోమీటర్ల తారు రోడ్డు, 3.గ్రామపంచాయతీ భవనం ,4 తండాలో 20 లక్షల సీసీ రోడ్ల 5 మినీ ఫంక్షన్ హాల్, 6.సేవదళ్ మహారాజు గుడికి నిధులు కేటాయించి తండ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి కి వినతపత్రం ఇచ్చి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త టిఆర్ఎస్ నాయకులు గుగులోత్ వస్త్రం నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ గుగులోత్ పర్ష,మాజీ డైరెక్టర్ భూక్య చెవి వార్డు సభ్యులు గుగులోత్ దేవిలాల్,బిక్కు రాజు,మంజియా తదితరలు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉంటేనే సమర్థవంతంగా విధులు నిర్వహించగలుగుతాం

మొదటి పేజీ తరువాయి...

**- నిత్య యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టు సాధించవచ్చు**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టు సాధించవచ్చని, నిత్య జీవితంలో యోగా ఒక అలవాటుగా మార్చుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ సిబ్బందికి తెలిపారు. శుక్రవారం రోజున జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించి యోగా నిపుణులచే పోలీసు సిబ్బందికి యోగాలో శిక్షణనిచ్చారు. నిరంతరం విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించవద్దని ఎస్పీ పిలుపునిచ్చారు. పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో ఆర్‌కె డయాగోన్నస్టిక్స్ వారి సౌజన్యంతో జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. అందులో భాగంగా పోలీసు సిబ్బందికి, అధికారులకు డయాబెటిస్, కార్డియాక్ స్క్రీనింగ్, బ్లడ్ షుగర్, ఈసీజీ, ఫిజిషియన్ తదితర టెస్టులు చేయడం జరిగింది. అనంతరం పోలీసు సిబ్బందితో పాటు ఎస్పీ, అదనపు ఎస్పీ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధి నిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బంది యొక్క కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతా వారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగాను మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ వంటివి మన దినచర్యలో భాగంగా చేసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారినపడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిది అన్నారు. కొన్ని వ్యాధులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేది కాదని ప్రస్తుతం సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో కలవని ప్రత్యేకంగా మనకు అందుబాటులో గల ఆరోగ్య భద్రత సద్వినియోగం చేసుకోవలన్నారు. 40 సంవత్సరాలు పైబడిన ప్రతిఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒకసారైనా మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి మందులు వాడి దానికంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచించారు. సిబ్బంది ఆరోగ్యం పట్ల సంక్షేమం పట్ల ఎస్పీ తీసుకుంటున్న శ్రద్ధ విశేషమైనదని, ఉచిత మెడికల్‌క్యాంపును ఏర్పాటు చేసినందుకు అధికారులు సిబ్బంది ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్‌ఐలు కుమారస్వామి, రజనీకాంత్, యాదగిరి, సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, నవీన్ కుమార్, ఎస్‌ఐలు, ఆర్ఎస్‌ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# పేషంట్ల వద్ద సిబ్బంది ఎలాంటి డబ్బు వసూళ్లు చేయవద్దు

మొదటి పేజీ తరువాయి...

**- జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్**



జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందిన తరువాత పేషంట్ల వద్ద నుంచి ఎటువంటి డబ్బులు ఆశించవద్దని, అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు కొంత మంది సిబ్బందికి డబ్బులు ఇవ్వడం గమనించామని, ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న ప్రతి సేవలు పూర్తిగా ఉచితమని, ఆసుపత్రిలో నిర్వహించే ప్రసవాలు, శిశు వైద్యం, ఆర్థో సర్జరీలు, జనరల్ సర్జరీలు అపెండిక్స్, హెర్నియా, బిపి, షుగర్, ఆప్తమాలజిస్ట్ సేవలు, డెర్మటాలజీ, ఈఎన్‌టి సేవలు ఇతర సాధారణ వైద్య సేవలు పూర్తిగా వంద శాతం ఉచితమని, ప్రజలు ఆసుపత్రి సిబ్బందికి ఎలాంటి డబ్బులు ఇవ్వవద్దని ఆయన సూచించారు. ఆసుపత్రిలో చైల్డ్ కేర్ విభాగంలో చిన్న పిల్లల కోసం ఆట వస్తువులు ఏర్పాటు చేశామని, ఆసుపత్రి వెనుక ప్రాంతంలో సిబ్బంది కోసం వాలీబాల్ కోర్టు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులున్నారు.

# నేడు జాతీయ లోక్ అధాలత్ నిర్వహణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నేడు పెద్దపల్లి జిల్లాలో జాతీయ లోక్ అదాలత్‌లను నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. రాజీ పడదగిన కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని కోర్టులో్ల ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇల్లాలో రాజీపడదగిన 364 లిటిగేషన్ కేసులు, 204 బ్యాంక్‌లకు సంబంధించి ప్రీ లిటిగేషన్ కేసులు, 39 టెలిఫోన్ డిపార్టమెంట్ వారికి సంబంధించి ప్రీ లిటిగేషన్ కేసులు గుర్తించడం జరిగిందని తెలిపారు. క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, కుటుంబ తగాదాలకు సంబంధించి కేసులు, బ్యాంక్ కేసులను ఇరు పక్షాల సమ్మతితో జాతీయ లోక్ అదాలత్ ద్వారా సునాయాసంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎం.అర్జున్, జూనియర్ సివిల్ జడ్జి కె.రాణి తదితరులున్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కోసం పనిచేయాలి

**- ప్రజలకు జవాబుదారిగా విధులు నిర్వహించాలి**

**- మరింతా ప్రజల్లో పోలీసుల పై నమ్మకం కలగాలి**

**- కోనరావుపేట పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ - ఎస్పీ అఖిల్ మహాజన్**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్క పోలీస్ పని చేయాలనీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. శుక్రవారం కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు రికార్డులు పరిశీలించి, పలు సూచనలు సిబ్బంది సూచించడంతో పాటు పోలీస్‌స్టేషన్ అవరణలో ఉన్న పోలీస్ గ్రంధాలయంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారిగా విధులు నిర్వహించాలన్నారు. అదేవిధంగా ప్రజల్లో పోలీసుల పై మరింతా నమ్మకం కలిగేలా పని చేయాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ఇప్పటికే ప్రజలకు పోలీస్ సేవలు చేరువయ్యాయని, మరింతా దగ్గరయ్యేలా మెరుగైనా సేవలందించాలన్నారు. పోలీస్‌లకు ప్రజల రక్షణే ముఖ్యమని, దానికి ప్రజలు కూడా పోలీస్‌లకు సహకరించాలన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఉండేలా ప్రజల్లో అవగహన కల్పించాలన్నారు. అప్పుడే గ్రామాల్లో జరిగే చోరీలను అరికట్టవచ్చన్నారు. అదేవిధంగా గ్రామాల్లో అపరిచితులు సంచరిస్తే వెంటనే పోలీసుల సమాచారం అందించాలన్నారు. ఆయా సమస్యల పై పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాద పూర్వకంగా ఉండాలనీ, వారికి న్యాయం జరిగుతుందనే భరోసాను కల్పించాలన్నారు. ప్రజలకు సమస్యలు ఉన్నప్పుడు నేరుగా పోలీస్‌లను సంప్రదించాలని, అప్పుడే పోలీస్‌లు వారికి తగిన న్యాయం చేయగలరని అన్నారు. యువత చెడు వ్యవసనాలకు పాల్పడకుండా, సన్మార్గంలో పయనిస్తూ, సమాజంలో మంచి పౌరులుగా ఉండాలన్నారు. అనంతరం విధుల పట్ల పోలీస్‌లకు పలు సూచనలు, జాగ్రత్తలు తెలిపారు. ఆయన వెంట వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ, చందుర్తి సీఐ కిరణ్‌కుమార్,ఎస్ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.



# పేద విద్యార్థులకు ప్రభుత్వం మెరుగైన విద్య

**- మన ఊరు-మన బడి కార్యక్రమం అమలు మన అందరి బాధ్యత**

**- 12 అంశాల పనులు పూర్తి చేయాలని ఆదేశం - జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను మెరుగైన విద్య జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మన ఊరు–మన బడి కార్యక్రమంపై జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు–మన బడి కార్యక్రమం ద్వారా చేపడుతున్న పాఠశాలల పునరుద్ధరణలో నాణ్యత ప్రమాణాలు పాటించి జిల్లాలోని పాఠశాలలో విద్యుత్, మంచినీరు, ఫర్నీచర్, డిజిటలైజేషన్ మొదలగు వాటిని సమకూర్చి మోడల్ పాఠశాలలుగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ రేటు పెరిగిందని, విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పన దిశగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని ప్రజాప్రతినిధులు సొంత కార్యక్రమంగా భావించి పని చేయాలని జెడ్పి చైర్‌పర్సన్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందించే నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రభుత్వ లక్ష్యం సాధించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. భోవితరాల విద్యార్థిని విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మన ఊరు–మన బడి క్రింద మంజూరు అయిన అన్ని పనులను పూర్తి స్థాయిలో ఒక నిర్దిష్టమైన కాలపరిమితి 2023 మే 15 లోగా ఎట్టి పరిస్థితిలో పూర్తి అగునట్లు తద్వారా వచ్చే విద్యా సంవత్సరంనకు సిద్ధం చేసి విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో ఉండేలా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత కార్యనిర్వాహక ఇంజనీరింగ్ అధికారి(ఇఇ), డిప్యూటీ ఇఇలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఈవో రామానుజాచార్యులు, డిఇవో జగన్‌మోహన్‌రెడ్డి, విద్యాశాఖ, ఈఈలు, డిప్యూటీ ఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.



